నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి

ఓటర్ జాబితా పరిశీలన



ఓటరు జాబితా పరిశీలిస్తున్న క్రిస్టినా జెడ్ చోంగ్తు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఉన్న 229 పోలింగ్ బూత్‌ను మంగళవారం రాష్ట్ర ఎలక్ట్రల్ రోల్ అబ్జర్వర్‌ను క్రిస్టినా జెడ్ చోంగ్తు పరిశీలించారు. అనంతరం ఓటరు జాబితాలో పరిశీలించి అందులో గతంలో ఉన్న ఓట్ల కంటే 9 శాతం ఎక్కువగా కొత్తగా ఓటర్లు నమోదు అయ్యాయని బిఎల్ఓ తోటరాజును రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ క్రిష్టిన జెడ్ చొంగ్తు అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ బూత్‌ల వారిగా జాబితా సిద్ధంగా ఉందని ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు సిద్ధంగా ఉంచుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ మను చౌదరి, ఎల్లారెడ్డి ఆర్ డి ఓ ప్రభాకర్, తాసిల్దార్ సురేష్ పంచాయతీ సెక్రెటరీ రాజు పాల్గొన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ మండలంలోని కంచర్ల గ్రామంలో తెలంగాణ ఆయుష్ కమిషనర్, వరంగల్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధులు రాకుండా ఉచిత ఆయుర్వేద శిబిరాన్ని నిర్వహించినట్లు వైద్యులు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆరోగ్యకరదీపికలను సర్పంచ్ చంద్రకళ మాధవరెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఏ ఎన్ ఓ మహమూద్ బేగ్, ప్రసాద్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ, ఆశాల సమస్యలపై చిత్తశుద్ధి లేని

ప్రభుత్వాన్ని గద్దెదింపాలి

- కొనసాగుతున్న అంగన్‌వాడీ, ఆశాల సమ్మె
- మానవహారం, అంబేద్కర్ విగ్రహాలకు వినతితో నిరసన



బోధన్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీల, ఆశాల నిరసన..



బాన్సువాడలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆశాల నినాదాలు

నవతెలంగాణ-బోధన్/బాన్సువాడ(నసురుల్లాబాద్)

రాష్ట్ర వ్యాప్తంగా గత 16 రోజులుగా సమ్మెలో ఉన్న అంగన్వాడీ, 2 వ రోజు నుండి సమ్మె లో పాల్గొంటున్న ఆశా వర్కర్లు సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, మహిళా కార్మికులను రోడ్డున పడేసిన ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో గద్దె దింపేందుకు సిద్ధం కావాలని, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శంకర్ గౌడ్, నూర్జహాన్ అన్నారు. మంగళవారం బోధన్ తహశీల్దార్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు వారు ర్యాలీ నిర్వహించిన అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. కనీస వేతనం, పర్మినెంట్, ఉద్యోగ భద్రతను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల ప్రకారం ,అంతర్జాతీయ లేబర్ కాన్ఫరెన్స్ నిబంధనల ప్రకారం 26000/-ల వేతనం ఇవ్వాలని అడిగితే ప్రభుత్వం స్పందించకపోవడం సమంజసం కాదన్నారు. పథకాల పేరుతో కోట్ల రూపాయల నిధులు దుబారా ఖర్చులు చేసే ప్రభుత్వం అంగన్వాడీ,ఆశా కార్మికుల వేతనాలు పెంచి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏషాల గంగాధర్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా నాయకులు విక్టోరియా రాణి, రేణుక , లావణ్య, మేరీ, తార, అనీష్, వినోద, ఆశ యూనియన్ జిల్లా నాయకులు దివ్య, రాజేశ్వరి సుజాత, విజయ, సుధమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి ఆశాల వినతి

బాన్సువాడ(నసురుల్లాబాద్) : రాష్ట్ర ప్రజలకు సేవలందిస్తున్న తమకు.. ప్రభుత్వం కనీస వేతనం అందజేయడంలేదని, చాలీ చాలని వేతనాలతో తమ కుటుంబాల పూటగడవడం కష్టంగా మారిందని ఆశాలు ఆవేదన వ్యక్తం చేశారు. సీఐటీయూ నాయకులు రవీందర్ గౌడ్, ఖలీల్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి వినతి పత్రం అందజేశారు. సిఐటియు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఆశాలతో సర్వేలు చేయించుకొని వారి సమస్యలను పరిష్కరించకుండా శ్రమ దోపిడీకి గురి చేస్తుందని విమర్శించారు. అధికారుల వేధింపులు ఆపాలని, ఆశలకు కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.25 లక్షల ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రవీందర్ ఖలీల్ మండల వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలే మాకు సర్టిఫికేట్

- గవర్నర్ తిరస్కరణ.. సబబే
- కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి
- 3న మోడీ రాక నేపథ్యంలో ఏర్పాట్లు పరిశీలన



మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

పరిపాలన చేతకాని దద్దమ్మలకు వాళ్ళు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పవలసిన అవసరం నాకు లేదని, కేటీఆర్ తండ్రిని అడ్డం పెట్టుకుని రాజకీయాలు లోకి వచ్చారని, ఆయన షాడో ముఖ్యమంత్రి అని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. తాము సాధారణ కార్యకర్తల నుండి పైకి వచ్చామని, మాకు కల్వకుంట్ల కుటుంబం సర్టిఫికేట్ ఇవ్వవలసిన అవసరం లేదని, మాకు ప్రజలే సర్టిఫికెట్ ఇస్తారని అన్నారు.

అక్టోబర్ 3వ తేదీనా నిజామాబాద్ నగరంలో మోడీ పర్యటన నేపథ్యంలో జీజీ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభకు స్థలాన్ని మంగళవారం కిషన్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ అక్టోబర్ 1న పాలమూరులో, అక్టోబర్ 3న నిజామాబాద్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని అన్నారు. అందులో భాగంగానే నిజామాబాద్ బహిరంగ సభ నుండే తెలంగాణ రాష్ట్రానికి 800 మెగావాట్ల విద్యుత్ ఎన్టిపిసిఎల్ ప్రాజెక్టుని వర్చువల్ గా ఇందూర్ కేంద్రం నుండి ప్రారంభించి, తెలంగాణ ప్రజలకు డెడికేట్ చేస్తారని తెలిపారు.

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ నామినేటెడ్ పదవులు ఇవ్వడానికి గవర్నర్ తిరస్కరించారు అని, గవర్నర్ చాలా మంచి నిర్ణయం చేశారని, కెసిఆర్ కు కొమ్ముకాసేవారికి, వారికి ఏజెంట్లుగా పని చేసే వారికి, వారి అడుగులకు మడుగులు ఒత్తె వారికి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ నామినేటెడ్ పదవులను ఇవ్వడానికి ప్రభుత్వం లేదని, గవర్నర్ అంగీకరించారని తెలిపారు. అదే విధంగా తెలుగు సినిమాను ప్రపంచానికి తెలుగు ప్రఖ్యాతిని తెలియజేసినటువంటి డైరెక్టర్ రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్‌ను నామినేట్ చేశామని, ఆయన మంచి రచయిత అని , అదేవిధంగా బిజెపి ప్రభుత్వం గవర్నర్ కోటాలో కవులకు, కళాకారులకు, విద్యావంతులకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఎండల లక్ష్మీనారాయణ, పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు బస్వ లక్ష్మీనరసయ్య, రాష్ట్ర కార్యవర్గసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త, రూరల్ ఇంచార్జీ దినేష్ కులచారీ, బోధన్ ఇంచార్జీ వడ్డీ మోహన్ రెడ్డి, బీజేపీ నాయకులు పోతన్కర్ లక్ష్మీ నారాయణ, పైడి రాకేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె సైరన్

- 3న చలో హైదరాబాద్.. 8 నుంచి సమ్మె



సమ్మె నోటీసు అందజేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

నవతెలంగాణ-బాన్సువాడ (నసురుల్లాబాద్)

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా సిఐటియు ఆధ్వర్యంలో బాన్సువాడ మున్సిపాలిటీ కార్మికులు మంగళవారం బాన్సువాడ మున్సిపాలిటీ కమిషనర్ రమేష్‌కు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు సిఐటియు జిల్లా నాయకులు రవీందర్, ఖలీల్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అనేకమార్లు ప్రభుత్వాన్ని కోరినప్పటికీ స్పందించలేదన్నారు. ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ అక్టోబర్ 3వ తేదీన సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. అలాగే అక్టోబర్ 8వ తేదీ అర్ధరాత్రి నుంచి నిరవధిక సమ్మెను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని ఉద్యోగ, కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని మున్సిపాలిటీ కార్మికు లందరికీ కనీస వేతనం రూ 24 వేలు ఇవ్వాలనే డిమాండ్‌ను పట్టించు కోవడం లేదన్నారు. బాన్సువాడ కమిషనర్ గారికి మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీస్ కామారెడ్డి జిల్లా మున్సిపల్ కార్మికుల గౌరవ అధ్యక్షులు ఖలీల్ మాట్లాడుతూ వచ్చే నెల మూడో తేదీనా మున్సిపల్ కార్మికులు చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని తేదీ 8 నుండి సమ్మెను కూడా విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు బుజ్జి గారి సాయిలు కార్యదర్శి రాజు రాజేష్ తదితర పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో

గణేష్ నిమజ్జనోత్సవానికి ఏర్పాట్లు

- శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించిన కలెక్టర్, సీపీ
- జానకంపేట్ రైల్వే క్రాస్ లైన్ నుంచి 8 అడుగుల లోపు విగ్రహాలకే అనుమతి
- అంతకు పైబడిన విగ్రహాలు జన్నెపల్లి మీదుగా ఉమ్మెడ గోదావరిలో నిమజ్జనం



జక్రాన్‌పల్లి వద్ద రైల్వేలైన్ క్రాసింగ్ వద్ద పరిశీలిస్తున్న కలెక్టర్, సీపీ

నవతెలంగాణ-కంఠేశ్వర్/నిజామాబాద్‌సిటీ

ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణతో కలిసి కలెక్టర్ మంగళవారం వినాయక శోభాయాత్ర కొనసాగే మార్గాన్ని పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతం నుండి శోభాయాత్ర ప్రారంభం కానుండగా, భారీ విగ్రహాలను నిమజ్జనం చేసే మార్గమైన అర్సపల్లి, సారంగాపూర్, జానకంపేట్, నవీపేట్, యంచ గ్రామాల మీదుగా బాసర బ్రిడ్జి వరకు గల మార్గాన్ని పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా అక్కడక్కడా చెడిపోయి ఉన్న రోడ్డును యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రోడ్లకు ఇరువైపులా అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను పైకి బిగించాలని సూచించారు. కాగా, జానకంపేట్ రైల్వే క్రాసింగ్ మీదుగా ఎనిమిది అడుగులకు పైబడి ఎత్తు కలిగిన విగ్రహాలను తరలించే వీలు లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గంగా జన్నెపల్లి మీదుగా నందిపేట మండలం లోని ఉమ్మెడ గోదావరి పరీవాహక ప్రాంతాన్ని పరిశీలించారు. భారీ విగ్రహాల నిమజ్జనం కోసం క్రేన్లను అందుబాటులో ఉంచాలని, తగిన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిమజ్జనోత్సవంలో ఏ చిన్న ప్రమాదానికి కూడా ఆస్కారం లేకుండా ముందు జాగ్రత్త చర్యలన్నీ చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా బాసర బ్రిడ్జి వద్ద కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ, వినాయక నిమజ్జన శోభాయాత్రకు అవసరమైన అన్ని సదుపాయాలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కల్పిస్తామని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ శోభాయాత్ర నిర్వహించుకోవాలని హితవు పలికారు. ప్రధానంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా, నీటిలో మునిగి గల్లంతు కావడం, రోడ్డు ప్రమాదాలకు గురి కావడం వంటి ఘటనలు ఎక్కువగా జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపడతామని అన్నారు. నిజామాబాద్ ఏసీపీ కిరణ్ కుమార్, ట్రాన్స్ కో, మున్సిపల్, ఆర్‌అండ్‌బీ, అగ్నిమాపక, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు ఉన్నారు.

చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు కృషి చేయాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



నివాళి అర్పిస్తున్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/కంఠేశ్వర్

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ 128వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం వినాయక్ నగర్ లో గల ఐలమ్మ విగ్రహానికి జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, కలెక్టర్, ఇతర జిల్లా శాఖల అధికారులు, వివిద కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేశారని గుర్తు చేశారు. హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసి స్ఫూర్తిదాతగా నిలిచారని. అణగారిన వర్గాల్లో పోరాట స్ఫూర్తి రగిలించిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు నేటి తరం వారు కలిసికట్టుగా కృషిచేయాలని సూచించారు. మహనీయుల గురించి తెలుసుకుని, వారు సూచించిన బాటలో పయనించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మహనీయుల జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రమేష్, నర్సయ్య, నిజామాబాద్ ట్రాఫిక్ ఏ.సీ.పీ నారాయణ, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్, బీ.సీ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మాసిస్ట్‌ల సేవలు అమోఘం



ఫార్మాసిస్ట్ సవితను సన్మానిస్తున్న సిబ్బంది

నవతెలంగాణ-పిట్లం

ఫార్మసిస్ట్ సవిత సేవలు అమోఘమని పలువురు కొనియాడారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఫార్మసిస్ట్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఫార్మసిస్టుగా సేవలందిస్తున్న సవిత ఫార్మసిస్టు కు పూలమాల , శాలువాతో సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో మండల ప్రజలకు 18 నెలలపాటు ఆసుపత్రిలో నిర్విరామంగా ఫార్మసిస్టు సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శివకుమార్ , పూజ , సమద్ , హెడ్ నర్స్ శైలజ , పి హెచ్ ఎన్ అన్వరి బేగం , సూపర్వైజర్ యశోద, హెచ్ ఈ ఓ భూమయ్య , సిబ్బంది పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని అడ్లూరు ఎల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బదిలీపై వచ్చిన నరసింహ రావును బీఆర్ఎస్ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బొలిపల్లి మహేందర్ రెడ్డి, నాయకులు పైడి జనార్ధన్, రైతుబంధు అధ్యక్షులు శేకలి బాలరాజు, ఏఎంసీ డైరెక్టర్ ఆకుల సిద్ధి రాములు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉత్తమ సేవలకు గుర్తింపు



ఆర్టీసీ సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేసిన డిపో మేనేజర్ సరితా దేవి

నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)

బాన్సువాడ ఆర్టీసీ బస్ డిపోలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన డ్రైవర్ లకు, కండక్టర్‌లకు ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ జి, సరితదేవి ప్రగతి చక్ర పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క ప్రయాణికులు గమ్యం యాప్ ను డౌన్లోడ్ చేసుకొని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. బాన్సువాడ డిపో లో అదనపు బస్సులు కేటాయించుటకు కృషి చేస్తామన్నారు. రోజు వారీగా ప్రయాణికులకు ఏడాది పొడవునా ఉత్తమ సేవలందించిన ఆర్టీసీ డిపోకు చెందిన ఎస్ హన్మాండ్లు, నర్సమ్మ , ఎస్ నర్సింగ్ రావు, జ్ఞానేశ్వర్ ఎస్ విశ్వేశ్వర్ ఐదుగురికి రాష్ట్ర స్థాయి అవార్డులు లభించగా, హన్మండ్లు, ఎండి సమిబేగ్ లకు బస్ డిపో నుంచి క్యాష్ అవార్డులను అందజేశామ న్నారు. సంస్థపై ప్రజలకు మరింత నమ్మకం కలిగించేలా

- గమ్యం యాప్‌తో మరింత సేవలు : డిపో మేనేజర్ సరితా దేవి

విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసిన కండక్టర్లు, డ్రైవర్లను ప్రగతి చక్రం అవార్డులతో సత్కరించినట్టు తెలిపారు. ఉద్యోగుల సహకారం, ఐకమ త్యం వల్లే రీజినల్ స్థాయిలో గుర్తింపు వచ్చిందన్నారు. అవార్డులు రావడం చాలా సంతోషంగా ఉందని, అవార్డు లు అందుకున్న వారిని స్ఫూర్తిగా తీసుకుని సేవలందిం చాలని, సాధ్యమై నంత మేరకు ఆర్టీసీ సేవలను ప్రయాణికులకు అందుబాటులో ఉంచుతూనే.. అన్ని ప్రాంతాలకు సమయాను కూలంగా నడిపించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ బాన్సిలాల్, ఎంఎఫ్ కిష్టయ్య, డీఎస్పీ ఎస్ లక్ష్మీనారాయణ, కృష్ణ, అంజయ్య పాల్గొన్నారు.

కెరియర్ గైడెన్స్‌పై సెమినార్



నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండలంలోని డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సివిల్స్ కు ప్రిపేర్ అవుతున్న సాయి సింగ్ ఉన్నత చదువులు కెరియర్ గైడెన్స్ పై సెమినార్ నిర్వహించారు. విద్యార్థులు సాఫ్ట్‌వేర్ విభాగంలో ఎలా ఎదగాలి ప్రభుత్వ ఉద్యోగం పొందాలన్నా డిగ్రీ అర్హత కలిగి ఉండాలని డిగ్రీ స్థాయిలోనే తమ లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యం ఉన్నతంగా ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రాంతంలో విద్యార్థులు ప్రతిభ ఉన్న సరైన మార్గదర్శనం చేసేవారు లేక సివిల్ సర్వీసెస్, గ్రూప్స్, సాఫ్ట్‌వేర్ రంగాలపై పట్టు సాధించలేకపోతున్నారన్నారు. విద్యార్థులు బిఎడ్ పిజిలతోనే ఆగిపోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సివిల్స్ గ్రూప్ లాంటి పరీక్షల విధానం సిలబస్ ను విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రముఖర్జీ అధ్యాపకులు విద్యార్థులు ఉన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

నవతెలంగాణ-మద్నూర్

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు బస్సీ పటేల్ మండల యూత్ అధ్యక్షులు సుధాకర్ పటేల్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మద్నూర్ మండలంలోని సుల్తాన్ పేట్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు మండల యూత్ అధ్యక్షులు మద్నూర్ ఉమ్మడి మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దిన్ దయాల్ మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు షేక్ గఫర్ హాజరయ్యారు. ప్రతి ఇంటికి ఏదో ఒక రకంగా సంక్షేమ పథకాలు అందుతున్నా యని వాటిని ప్రజలకు వివరంగా తెలియపరచి వచ్చే ఎన్నికల్లో మళ్లీ బి ఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని గెలిపించుకునే విధంగా కృషి చేయాలని సూచించారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి



సమావేశమైన సభ్యులు

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి ప్రాథమిక సహకార సంఘం మహాజన సభ సమావేశం సొసైటీ చైర్మన్ తిప్పిరిశెట్టి గంగాధర్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. సొసైటీ కార్యదర్శి దేవేందర్ ఆర్థిక లావాదేవీలను రైతులకు చదివి వినిపించారు. అనంతరం రైతులకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రుణాలను సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి తోడ్పడాలని రైతులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న దీర్ఘ కాలిక రుణాలు వసూలు చేయాలని అలాగే కొత్త రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని రైతులు సభాముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కుంట శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు ఏనుగు లింగారెడ్డి, మామిడి సంజీవరెడ్డి, టేక్రియాల రఘునాథరావు, మొలిగె భీమయ్య, రైతులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలో కేజీబీవీ విద్యార్థుల ఉత్తమ ప్రదర్శన

నవతెలంగాణ-బాల్కొండ



మండల కేంద్రంలోని కస్తూర్బాకు చెందిన విద్యార్థినిలు జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచినట్లు పాఠశాల ప్రత్యేక అధికారి గరిగే భవాని మంగళవారం తెలిపారు. అండర్-12 బాలికల విభాగం 400 మీటర్ల పరుగు పందెంలో రిత్విక బంగారు పతకం ,జైశీల రజత పతకం, అండర్-10 బాలికల విభాగంలో సౌమ్య 50 మీటర్స్ పరుగు పందెంలో రజిత పతకం సాధించినట్లు ఆమె తెలిపారు పతకాలు సాధించిన విద్యార్థినులను వ్యాయామ ఉపాధ్యాయురాలు స్రవంతి, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రధాన రోడ్డు మధ్య గుంతకు మరమ్మతులు

● నవ తెలంగాణ వార్తకు స్పందన

నవతెలంగాణ-రెంజల్



మండల కేంద్రమైన రెంజల్ ప్రధాన రోడ్డుపై గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారిందని ఈనెల 13న నవ తెలంగాణలో ప్రచురించిన వార్తకు స్పందించారు. మంగళవారం సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్, ఎంపీడీవో శంకర్, సూపరిండెంట్ శ్రీనివాసులు గుంతను పూడ్చడానికి శ్రీకారం చుట్టారు.

నేడు టీడీపీ రిలే నిరాహారదీక్ష

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో (ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద) పాత కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద బుధవారం రిలే నిరాహారదీక్ష నిర్వహిస్తామని నిజామాబాద్ పార్లమెంటు అధ్యక్షులు దేగాం యాద గౌడ్ తెలిపారు. మంగళవారం టీడీపీ జిల్లా కార్యాలయం లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ రాష్ట్ర అధ్యక్షులు, పోలిట్ బ్యూరో సభ్యులు బక్కిని నర్సింలు వస్తున్నారని టీడీపీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమన్ని జయప్రదం చేయాలని కోరారు.

మురుగు కాలువ నిర్మించాలి

నవతెలంగాణ-మోర్తాడ్



మురుగునీరు నిలిచిన ప్రదేశం

మండల కేంద్రంలోని ఎనిమిదవ వార్డులోని కాలనీలో మురుగునీరు నిలిచి ఇబ్బంది పడుతున్నామని, మురుగు కాలువ నిర్మించాలని కాలనీ వాసులు పంచాయతీ కార్యదర్శికి మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సమస్యపై కొన్ని రోజుల నుండి కాలనీవాసులు గ్రామపంచాయతీకి విన్నవించిన స్పందించకపోవడంతో తక్షణమే మురుగు కాలువ నిర్మించాలని కాలనీవాసులు వినతి పత్రాన్ని అందజేస్తూ శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. మురుగునీరు ఆగే ప్రదేశంలో ఓ ప్రైవేట్ పాఠశాల సైతం ఉందని, విద్యార్థులు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందని అన్నారు. రహదారిపై మురుగునీరు నిల్వ ఉండి దోమలు వ్యాపిస్తున్నాయని తెలిపారు. తక్షణమే మురుగు నీరు నిల్వ ఉండే ప్రదేశంలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరారు.

సమస్యలు పరిష్కరించకుం సమ్మె ఉధృతం చేస్తాం

మధ్యాహ్న భోజన కార్మికులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె మరింత ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై .ఓమయ్య అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెలో భాగంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వై .ఓమయ్య మాట్లాడుతూ వారం రోజులు మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యలపై సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం సరైనది కాదన్నారు. ప్రభుత్వమే వేతనాలు పెంచి అమలు చేయకపోగా నాలుగు నెలలుగా పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించలేని కార్మికులు ఆందోళన నిర్వహిస్తే 22న బడ్జెట్ రిలీజ్ అయిన నేటికీ కార్మికుల ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ఎమ్మెల్యే కు తెలియజేస్తామని ప్రభుత్వం నుండి త్వరగా పరిష్కారం అయ్యే పద్ధతిలో సహకరిస్తామని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సాయమ్మ నాయకులు గంగమని ప్రమీల లక్ష్మి భారతి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టిని సారించాలి

● ఎంపీపీ రజనీకిషోర్



పౌష్టికాహారం అందజేసిన ఎంపీపీ, అధికారులు

నవతెలంగాణ-రెంజల్

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం పై ప్రత్యేక దృష్టిని సారించాలని ఎంపీపీ రజిని కిషోర్, సిడిపిఓ జానకి స్పష్టం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన పోషణ మాసం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కారమని, పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. ఆరు నెలల వరకు బిడ్డకు తల్లి పాలు తప్పనిసరి అన్నారు. గర్భిణులు, బాలింతలు ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని, వేడి వేడి అన్నం తీసుకున్నట్లయితే ఆరోగ్యంగా ఉంటారని వారన్నారు. పప్పు దినుసులు ఎక్కువగా వాడాలని, చిన్నారులకు రాగి జావా, జొన్న జావా, పల్లి బెల్లం ఎక్కువగా ఇచ్చినట్లయితే పిల్లలు ఆరోగ్యంగాఉంటారని అన్నారు. ప్రతిరోజు అంగన్వాడి చిన్నారుల ఎత్తు బరువులను తెలుసుకుంటూ వారికి పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. ఆటలు పాటల ద్వారా చిన్నారుల్లో ఆలోచనా శక్తి పెరుగుతుందన్నారు. అనంతరం గర్భిణీలకు సీమంతం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్, జడ్పీటిసి మేక విజయ సంతోష్, ఎంపీడీవో శంకర్, ఎంపీఓ గౌస్ ఉద్దీన్, సూపర్ హిట్ శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

గర్భిణి బాలింత మహిళలకు రక్త పరీక్షలు....

మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన పోషణ మాసంలో గర్భిణి బాలింత మహిళలకు రక్త పరీక్ష నమోనాలను స్వీకరించారు.

నేడు మండలంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి పర్యటన

కొండ లక్ష్మణ బాపూజీ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి బుధవారం మండలంలో పర్యటిస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ, స్థానిక పద్మశాలి సంఘంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడతారు. అనంతరం మండల కేంద్రంలో రూ.20 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణానికి, రూ.50 లక్షలతో కమ్మర్ పల్లి నుండి తడపాకల్ వెళ్లే రోడ్డులో వరద కాలువ వద్ద స్లాబ్ కల్వర్టు పనులకు, రూ.25లక్షలతో సింగల్ విండో కార్యాలయం వద్ద గోడౌన్ నిర్మాణానికి, రూ.50లక్షలతో మండల కేంద్ర శివారులోని గాంధీనగర్- నాగపూర్ గ్రామాల మధ్య రోడ్డు పై స్లాబ్ కల్వర్టు పనులకు శంకుస్థాపన చేయనున్నారు.మధ్యాహ్నం హాసకొత్తూరు గ్రామంలో రూ.80లక్షలతో హాసకొత్తూర్ నుండి జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం మెట్ల చిట్టాపూర్ బిటి రోడ్ పనులకు, రూ.6లక్షలతో గ్రామంలో సింగిల్ విండో గోడౌన్ నిర్మాణ పనులకు మంత్రి ప్రశాంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తారని దేవేందర్ తెలిపారు. పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

● చెవుల్లో పూలు పెట్టుకొని అంగన్వాడీల నిరసన

● అంబేద్కర్ విగ్రహాలకు వినతి





నవతెలంగాణ-విలేకరులు

కమ్మర్‌పల్లి: తమ డిమాండ్లు పరిష్కరించాలని, గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె కొనసాగుతుంది. మండల కేంద్రంలోని హాస కొత్తూర్ చౌరస్తా వద్ద నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె మంగళవారంతో 16వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా అంగన్వాడి ఉద్యోగులు చెవుల్లో పూలు పెట్టుకొని ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో అంగన్వాడీ ఉద్యోగులు అందిస్తున్న సేవలను ప్రభుత్వం విస్మరిస్తుందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అంగన్వాడి ఉద్యోగులను క్రమబద్ధీకరించడంతోపాటు రూ.26వేల వేతనం చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు మంజుల, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ : తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం నుండి ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తా వరకు వచ్చి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. అంగన్‌వాడి వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షురాలు లక్ష్మి, సిఐటియు మండల కార్యదర్శి కూతాడే ఎల్లయ్య మాట్లాడుతూ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం శ్రద్ధ చూపకపోవడంతో పాటు ఉద్యోగుల పై ఆరోపణలు చేస్తూ సమ్మె విరమించాలని అనడం సరైంది కాదన్నారు. వెంటనే అంగన్వాడీ యూనియన్ నాయకులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని కోరారు. పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాడ్యుటి చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ను టీచర్లకు 10 లక్షలు ఆయాలకు ఐదు లక్షలు చెల్లించాలి సీనియార్టీని బట్టి వేతనంలో వ్యత్యాసాలు ఉండే విధంగా ఇంక్రిమెంట్లు చెల్లించాలని అన్నారు. 2018లో కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం ఏరియర్స్ తో సహా చెల్లించాలి అని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సిద్దల నాగరాజు. జగదాంబ, లక్ష్మి, లావణ్య, సునంద, పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో...

జక్రాన్‌పల్లిలో...

బాల్కొండ: సమ్మెలో భాగంగా అంగన్వాడీ ఉద్యోగులు తహశీల్దార్ కార్యాలయం వద్ద నుండి ర్యాలీగా వెళ్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు రమేష్ బాబు, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు చంద్రకళ మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులు పిల్లలకు, బాలింతలకు సేవ చేయడమే కాకుండా ప్రభుత్వ కార్యక్రమాల్లో పని చేయించుకొని ఇప్పుడు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వానికి అంగన్వాడీలు చేసిన అన్యాయం ఏంటని ప్రశ్నించారు. తమ సమస్యలు పరిష్కరించని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడి ప్రధాన కార్యదర్శి బుస విజయ అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల మద్దతు

అంగన్వాడి ఉద్యోగుల సమ్మెకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్ మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగుల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం రూ.26 వేల వేతనం అందించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కపిల్, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, నాయకులు తదితులున్నారు.

జక్రాన్‌పల్లి: తమ సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్వాడి ఉద్యోగులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద సమ్మె శిబిరాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు సందర్శించి మద్దతు తెలిపారు. సమ్మె శిబిరం నుంచి అంగన్వాడి ఉద్యోగులు ర్యాలీగా వెళ్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ముప్కాల్: మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రమేష్‌బాబు మద్దతు తెలిపి మాట్లాడారు. ఒకవైపు రాష్ట్రంలో మహిళలకు సముచిత స్థానం కల్పిస్తామంటూ నమ్మపలుకుతూ వారి పట్ల చిన్నచూపు చూడడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, అంగన్ వాడి టీచర్లు వసంత, అమినా బేగం, వాణి, జ్యోతి, వరలక్ష్మీ, పద్మ, భాగ్యలక్ష్మి, సరిత, మేఘన తదితరులు పాల్గొన్నారు.



బాల్కొండ : మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు



కమ్మర్‌పల్లి :చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు



ముప్కాల్: మద్దతు తెలుపుతున్న రమేష్‌బాబు

రైతుల ప్రోత్సాహంతోనే సహకార సంఘం అభివృద్ధి

● సంఘం అధ్యక్షులు పోల మల్కారెడ్డి

నవతెలంగాణ-ఎడపల్లి



మాట్లాడుతున్న పోలమల్కారెడ్డి

రైతుల ప్రోత్సాహంతోనే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దినదిన అభివృద్ధి చెందుతుందని ఎడపల్లి ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు పోల మలక రెడ్డి అన్నారు. మంగళవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మహాజనసభ సమావేశాన్ని నిర్వహించారు. సంఘ అధ్యక్షులు.పోలమల్క రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. సహకార సంఘంలో చాలామంది వాటాదారులు ఉన్నందున రైతులు సకాలంలో ఎల్టి లోన్ రుణాలను చెల్లించడం జరిగిందన్నారు. మండలంలోని తానా కలన్ గ్రామంలో 70%మంది రైతులు (వాటాదారులు). ఎల్‌టి లోన్ రుణాలు చెల్లించడం హర్షిని నియ్యమన్నారు. ఎల్టి లోన్ రుణాలు సకాలంలో కట్టినట్లయితే రుణమాఫీ కూడా వర్తిస్తుందన్నారు. కట్టిన రుణాలకు కమిషన్ కూడా ప్రభుత్వం అందజేస్తుందని ఆయన గుర్తు చేశారు. మండలంలోని మంగళ్ పాడ్ గ్రామంలో ఖరీఫ్ పంట ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఐకెపికి కాకుండా ఎడపల్లి సహకార సంఘం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ విషయాన్ని పిడి దృష్టికి తీసుకెళ్తామని జిల్లా పరిషత్ అధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్ రైతులకు హామీ ఇచ్చారు. మంగళ్ పాడ్ గ్రామ రైతులకు కుర్నాపల్లి ఎడపల్లి మల్లెపాడు, మంగల్‌పహాడ్ రెవెన్యూ శివార్లలో పంట భూములు ఉన్నందున ధాన్యం విక్రయించే సమయంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె గుర్తు చేశారు. ఐకెపి ద్వారా ఏర్పాటు చేస్తే కేవలం మల్లెపాడు, మంగల్ పాడ్ రైతుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, రైతులు తమ దృష్టికి తెచ్చారని ఆమె అన్నారు. సహకార సంఘం ద్వారా మంగళపాడ్‌లో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే గ్రామ రైతులకు న్యాయం జరుగుతుందని దీన్ని పిడి దృష్టి తీసుకెళ్తానని ఆమె పేర్కొన్నారు. అనంతరం అధ్యక్షులు పోల మల్కా రెడ్డి మాట్లాడుతూ తప్పనిసరిగా సహకార సంఘం పరిధిలోని ఎడపల్లి తానాకలాన్ , కుర్నాపల్లి, సంగం పరిధిలోకి మంగళ్ పహాడ్ ,వడ్డేపల్లి ,ధర్మారం, ఇబ్రహీంపూర్, మల్లెపాడు, తమ సంఘం పరిధిలోకి వస్తాయని తెఉలిపారు. సమావేశంలో సహకార సంఘం అధ్యక్షులు పోల మలక రెడ్డి, జడ్పీ ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్, సహకార సంఘం ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి,- పరశురాం గౌడ్, నగేష్ గౌడ్, కమలాకర్ రెడ్డి, బర్ధిపూర్ అనిల్, సంఘం పాలకవర్గం రైతులు పాల్గొన్నారు.

కిసాన్ క్రెడిట్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలి

● పశుసంవర్ధక అధికారిణి రాజ్యలక్ష్మి

నవతెలంగాణ-ఏర్గట్ల

పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రైతులకు అందించే కిసాన్ క్రెడిట్ కార్డుల కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ అధికారిణి రాజ్యలక్ష్మీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పథకం ద్వారా ఆవులు,మేకలు,గొర్రెల పోషణ కోసం ఎలాంటి తాకట్టు(జామీను)లేకుండా లక్షా 60 వేల వరకు రుణం పొందవచ్చని తెలిపారు. అంతకంటే ఎక్కువ రుణం కావాలనుకుంటే జామీను ఇవ్వాలని అన్నారు. దరఖాస్తులు మండల కేంద్రంలోని పశుసంవర్ధక ఆస్పత్రిలో చేసుకోవాలని తెలిపారు.

హెల్మెట్ల పంపిణీ



హెల్మెట్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-ఏర్గట్ల

మంత్రి ప్రశాంత్ రెడ్డి యువకులకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌లతో పాటు ఉచితంగా అందించిన హెల్మెట్లను మంగళవారం బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పూర్ణానందం, సర్పంచ్ పత్తిరెడ్డి ప్రకాష్, కోఆప్షన్ మెంబర్ అష్రాఫ్, పీఏసీఎస్ అధ్యక్షులు పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అశోక్, నాయకులు నర్రా అశోక్, అంజమల్లు, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల హక్కుల చట్టంపై సమావేశం

నవతెలంగాణ-కంఠేశ్వర్

వికలాంగుల సంక్షేమం వివిధ అభివృద్ధి పథకాలలో వికలాంగుల హక్కుల చట్టం, 2016 రూల్స్ 2018 అమలుకు మంగళవారం అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్), నిజామాబాద్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి సమితీ సభ్యులు జిల్లాలో గల వివిధ కేటగిరీలకు చెందిన దివ్యాంగుల సమస్యలపై చర్చించారు. ఎక్కువ సంఖ్యలో సదరం సర్టిఫికెట్ల జారీ, ప్రభుత్వ కార్యాలయాలలో, పోలీస్ స్టేషన్ లలో, మండల కార్యాలయాలలో దివ్యాంగులకు కించపరచ కుండా బోర్డులను ఏర్పాటు చేయుట, దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటేడ్ మోతరైజ్డ్ ట్రైసైకిల్ మంజూరి, స్వయం ఉపాధి నిమిత్తం అందించే సబ్సిడీ రుణాల మండల స్థాయిలో పెంచడంపై చర్చించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్), జిల్లా సంక్షేమ అధికారి ఎస్.కే. రసూల్ బీ జిల్లా అధికారులు, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉన్నతస్థాయిలో నిలపడమే స్వయం సహాయక సంఘాల ఉద్దేశం

ఐకెపి 9వ వార్షిక మహాసభలో ఏపీఎం మోహన్



మహిళా సంఘాలకు ప్రొసీడింగ్ కాపీ అందజేస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని రైతు వేదికలో మండల సమాఖ్య అధ్యక్షురాలు విప్లవ కుమార్ ఆధ్వర్యంలో తొమ్మిదవ వార్షిక మహాసభ ఏర్పాటు చేశారు. మండలంలోని 29 గ్రామ సంఘాలతో మండల సమాఖ్యగా ఏర్పడి పొదుపు చేసుకుంటున్నారని తెలిపారు. ఏపీఎం మోహన్ మాట్లాడుతూ మహిళా సమాఖ్య, స్త్రీనిధి ఆధ్వర్యంలో తక్కువ వడ్డీకి రుణాల అందజేస్తూ, కొన్ని రుణాలను సబ్సిడీ రూపంలో అందించి 30 నుంచి 40శాతం కొన్ని పథకాల కింద రాయితీ కూడా ఇవ్వబడుతుందని తెలిపారు. ప్రతి కుటుంబాన్ని దారిద్ర్యరేఖ నుండి తీసుకొచ్చి వారికి ఉన్నత స్థాయిలో నిలపడమే స్వయం సహాయక సంఘాల ముఖ్య ఉద్దేశమని అన్నారు. మండల మహిళా సమాఖ్య బిల్డింగ్ కోసం రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ 20 లక్షల రూపాయల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. అనివార్య కారణాల వల్ల ఎమ్మెల్యే రలేకపోతున్నారని కచ్చితంగా మహిళా సంఘాలకు ఆయన తరపున తోడ్పాటు ఉంటుందని ఏపిఎం మోహన్ తెలిపారు. కార్యక్రమంలో. సీసీలు హరిబాబు శ్రీదేవి, సునీత, ప్రవీణ, ఎమ్మెస్ ఆపరేటర్ సౌమ్య పాల్గొన్నారు.

జిల్లా అథ్లెటిక్స్‌లో ఆక్స్‌ఫర్డ్‌కు 8 పతకాలు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



పతకాలు సాధించిన విద్యార్థులతో కరస్పాండెంట్, ఉపాధ్యాయులు

జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల్లో 12 సంవత్సరాలు , 8 సంవత్సరాల విభాగంలో ఆక్స్‌ఫర్డ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు 8 పథకాలు పతకాలు సాధించారని ముఖ్య అతిథిగా జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజగౌడ్, ఉపాధ్యక్షులు కపిల్, పాఠశాల కరస్పాండెంట్ మామిడాల మోహన్ విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మామిడాల మోహన్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జరిగిన వివిధ పోటీలలో విద్యార్థులు మూడు బంగారు పతకాలు, రెండు వెండి, మూడు తామ్ర పతకాలు సాధించడం గర్వకారణమని అన్నారు. పతకాలు సాధించడానికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు రంజిత్ ని అభినందించారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభని బయటకు తీసి ప్రోత్సహించినప్పుడే వారు అద్భుతాలు సృష్టించగలరని అన్నారు. సుమారు 106 పాఠశాలల నుండి 600 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనగా ఒక్క ఆక్స్‌ఫర్డ్ పాఠశాలకి 8 పతకాలు రావడం అభినందనీయమని, పాఠశాల యాజమాన్యాన్ని, వ్యాయామ ఉపాధ్యాయుడిని కొనియాడారు. జిల్లా అథ్లెటిక్ అసోసియన్ ఉపాధ్యక్షులు కపిల్ మాట్లాడుతూ ప్రత్యేకమైన శిక్షణ ఇవ్వడం ద్వారా జాతీయస్థాయిలో చిన్నారులు రాణించగలిగే అవకాశం ఉందని అన్నారు. తమ సంఘం ద్వారా విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. అతిథుల చేతుల మీదుగా శాలువాలు కప్పి, సర్టిఫికేట్, మెమెంటోను అందించి మెడల్స్‌తో మెడిసిన్ త్రోబాల్లో స్నేహిత (బంగారు), జాగృతి (వెండి), ప్రగస్య (తామ్ర) పతకాలు సాధించగా, 50 మీటర్ల పరుగు పందెంలో బి.అన్విత, అద్వైత (అక్క చెల్లెల్లు) రజిత, తామ్ర పతకాలు సాధించారు. పదేళ్లలోపు బాలబాలికలకు ఏర్పాటు చేసిన మెడిసిన్ త్రో బాల్ పోటీలో ఎం.డి. సాకీబ్ (బంగారు), సయ్యద్ అఫాన్ తామ్ర పతకాన్ని సాధించగా, 12 సంవత్సరాల మెడిసిన త్రోబాల్‌లో జస్వంత్ గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను సన్మానించారు.

నవతెలంగాణ
కామారెడ్డి
బుధవారం | సెప్టెంబర్ 27, 2023 | www.navatelangana.com

బాల్య వివాహాలు అరికట్టాలి

నవతెలంగాణ-మాచారెడ్డి

మాచారెడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం కళాశాల ఆవరణలో సాధన సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు చేసుకుంటే కలిగే అనర్థాలను సాధన సంస్థ కోఆర్డినేటర్ ప్రీతి వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బుద్ధిరాజు మాట్లాడుతూ బాల్యవివాహాల నివారణ కోసం విద్యార్థులు సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపల్

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని మహంకాళి గుడి నుండి తిమ్మానగర్ రోడ్డు వరకు సీసీ రోడ్డు పనులు మంగళవారం స్థానిక సర్పంచ్ విజయలక్ష్మితో కలిసి ప్రారంభించినట్లు జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ నిధుల నుండి 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణ పనులు చేపట్టినట్టు తెలిపారు. నిర్మాణ పనులలో నాసిరకము కాకుండా నాణ్యతతో కూడిన సీసీ రోడ్డు పనులు చేపట్టాలని ఆయన ఆదేశించారు. సకాలంలో పనులు పూర్తి చేస ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇబ్రహీం జునోది , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంబిగే హన్మాండ్లు, వార్డు మెంబర్ గాండ్ల సత్యం , నాయకులు బాబు మేస్త్రి , రవి , గాండ్ల ప్రకాష్ , అంబదాస్ , అంబా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఫాం హౌస్ అడగట్లే..
న్యాయమైన డిమాండ్లు పరిష్కరించండి

- సీఐటీయూ నాయకుల డిమాండ్
- 16వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె
- సమ్మెలో భాగంగా రెండో రోజు ఆశాల ర్యాలీ, అంబేద్కర్ విగ్రహాలకు వినతి



పిట్లంలో మానవహారంతో నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు



రామారెడ్డిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆశాలు

నవతెలంగాణ-పిట్లం

తామేమీ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఫామ్ హౌస్ అడుగట్లేదని అంగన్‌వాడీ ఉద్యోగుల, ఆశాల న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలని కోరుతున్నామని సీఐటీయూ నాయకులు తెలిపారు. సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీల, ఆశాల సమ్మె కొనసాగుతున్నాయి. మంగళవ ారంతో అంగన్‌వాడీల సమ్మె 16వ రోజుకు చేరుకోగా, ఆశాల సమ్మె 2వ రోజుకు చేరుకుంది. వివిధ రూపాల్లో ఆందోళనలు చేపడుతున్నారు.

పిట్లం : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంగన్‌వాడీ ఉద్యోగులు రాస్తారోకో చేపట్టారు. సీఐటీయూ జిల్లా నాయకులు రవీందర్ మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులు న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్నారన్నారు. అందుకుగాను ప్రభుత్వము స్పందించి వెంటనే చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల శిశు సంక్షేమ , వయోవృద్ధుల , వికలాంగుల మంత్రి సత్యవతి రాథోడ్ చర్చలు జరిపి కనీస వేతనాలు, రిటైర్డ్ బెనిఫిట్స్ కల్పించాలని ఇచ్చిన హామీని ఆమె విస్మరించారన్నారు. మేము గొంతెమ్మ కోరికలు అడుగట్లేదని మండిపడ్డారు. అంగన్వాడీ ఉద్యోగుల నుండి ఒకటే అడుగుతున్నాం.. కెసిఆర్ జిల్లా కేంద్రం నుండి రాబోవు ఎన్నికలలో పోటీ చేయదలచిన నేపత్యంలో అంగన్వాడి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అంగన్వాడి ఉద్యోగుల ఉసురు తగిలి చంద్రబాబు నాయుడు 2003లో అడ్రస్ లేకుండా గల్లంతయ్యారో అదే మాదిరిగా కెసిఆర్ ప్రభుత్వం, పార్టీ పతనం అవ్వక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ప్రాజెక్టు కార్యదర్శి కుమ్మరి రాధా , పిట్లం , చిన్న కొడప్ గల్ , రాంపూర్ సెక్టర్ల లీడర్లు అన్నారం అనురాధ , జంగం సుమలత , కారేగాం అనురాధ , సుజాత , జగదీశ్వరి , గౌరవ్వ , పార్వతి , టీచర్లు , ఆయా లు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి ఆశాల వినతి

ఆశా వర్కర్ల కనీస వేతనాలు అమలు పరచాలంటూ పిట్లం మండల కేంద్రంలోని బాన్సువాడ చౌరస్తా గల అంబేద్కర్ విగ్రహానికి సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలోని నీటిపారుదల విశ్రాంతి భవనము ముందు ఆశా వర్కర్లు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని సీఐటీయూ జిల్లా నాయకులు రవీందర్ సందర్శించి మాట్లాడారు. ఆశా వర్కర్లకు పనికి తగ్గ వేతనం 18 వేల రూపాయలను అందించాలని డిమాండ్ చేశారు. వివిధ శాఖల కార్మికులకు ప్రకటిస్తున్న పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యములను కల్పించాలని కల్పించి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల అధ్యక్షురాలు కామేశ్వరి, శశికళ, సునీత, భాగ్యలక్ష్మి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి టీచర్‌లకు చేయూత

పిట్లం : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గల రోడ్డుపై అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి 16 రోజులకు చేరుకున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదు. పలువురు నాయకులు మద్దతు తెలుపుతూ వారి సమ్మె శిబిరాలను సందర్శించి సంఘీభావం ప్రకటిస్తూ ఆర్థిక సాయం చేస్తునఅనరు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ గ్రామపంచాయతీ మెంబర్ బొడ్ల రాజు స్పందించి తన వంతు సహాయముగా అంగన్వాడి టీచర్లకు రెండువేల రూపాయలను నగదు రూపంలో అందజేశారు. కాగా చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మండల రజక సంఘం వారు అరటి పండ్లను అందజేశారు.

ఐలమ్మ విగ్రహానికి మెమోరాండం

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి మంగళవారం అంగన్‌వాడీ సిబ్బంది మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను తీర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల అంగన్వాడీ టీచర్లు సిబ్బంది పాల్గొన్నారు.

రామారెడ్డి : మండల కేంద్రంలో మంగళవారం ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు సమస్యల పరిష్కారం కోసం సమ్మెను కొనసాగించారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అంగన్వాడీలు గత 16 రోజుల నుండి సమ్మె కొనసాగిస్తున్నారు. వైద్య సేవలో భాగంగా ఆశా వర్కర్లు కరోనా సమయంలో అనలేని సేవచేశామని, సమయపాలన లేకుండా వైద్య సేవలు అందిస్తున్నామని, ఆశా వర్కర్ల సేవను ప్రభుత్వం గుర్తించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆశా వర్కర్లు ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

ఫిక్స్‌డ్ వేతనంగా రూ.18 వేలు ఇవ్వాలి : ఆశాల డిమాండ్

మద్నూర్ : మద్నూర్ మండలంలో గల ఆశా వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మెబాట పట్టారు. సమ్మెలో భాగంగా మంగళవారం మద్నూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు ఆశా వర్కర్ల మండల యూనియన్ అధ్యక్షురాలు శ్యామల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఫిక్స్ పే కింద 18 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన పదకొండు రకాల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్లు పరిష్కరించే వరకు ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు.



మద్నూర్‌లో..



ఎల్లారెడ్డిలో చాకలి ఐలమ్మ విగ్రహానికి వినతిస్తున్న అంగన్‌వాడీలు, ఆయాలు



పిట్లంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న ఆశాలు

దొంగతనం నెపం మోపారని
వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-నందిపేట్



దొంగతనం నెపం మోపారని అవమానంతో తీవ్ర మనస్తాపానికి గురై ఓ వివాహిత ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై జి రాహుల్ తెలిపిన వివరాల ప్రకారం.. రాజ్‌నగర్ దుబ్బ ప్రాంతానికి చెందిన దేశెట్టి జమున తన డబ్బులను లక్ష్మీ(21) దొంగిలించిందని భావించి లక్ష్మితో గొడవపడి, అవమానకరంగా బూతు మాటలు తిడుతూ, కొడుతూ, చంపుతానని బెదిరించింది. తన డబ్బులు ఇవ్వకుంటే ఎక్కడైనా చచ్చిపో అని హేళన చేయడంతో అది మనసులో పెట్టుకొని అవమానకరంగా భావించి లక్ష్మి తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుందని మృతురాలి భర్త ప్రదీప్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ తెలిపారు. అమాయకురాలైన చిత్తరి లక్ష్మిని అవమానించి ఆత్మహత్య చేసుకునేందుకు కారకురాలైన దేశెట్టి జమున పై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

వ్యక్తిగతంగా దూషించాడని..
యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ- రామారెడ్డి



వ్యక్తిగతంగా ఇష్టం వచ్చినట్లు దూషించాడనే మనస్తాపంతో ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని ఉప్పల్‌వాయిలో మంగళవారం వెలుగుజూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... మండలంలోని ఉప్పల్వాయి గ్రామానికి చెందిన అన్నే వల్ల శ్రీనివాసును (33), అదే గ్రామానికి చెందిన బత్తుల ప్రసన్న కుమార్ వ్యక్తిగతంగా దూషించి, నీవు చనిపోకుంటే, నేనే నిన్ను చంపుతానని బెదిరించడంతో శ్రీనివాస్ మనస్థాపన చెంది ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తల్లి శంకరవ్వ ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు బత్తుల ప్రసన్నకుమార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ సుధాకర్ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ఆస్పత్రికి తరలించారు.

ఘోరరోడ్డు ప్రమాదం

- లైన్‌మెన్ మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు



మృతిచెందిన విద్యుత్‌శాఖ లైన్‌మెన్ గజేందర్

నవతెలంగాణ-నసురుల్లాబాద్

నసురుల్లాబాద్ మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రెండు సైకిల్ మోటార్లు ఢీకొని కిందపడగా.. వెను వెంటనే వెనుక ఉన్న లారీ పై నుంచి వెళ్లడంతో ఓ విద్యుత్తు శాఖ ఉద్యోగి అక్కడి అక్కడే మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. మంగళవారం సాయంత్రం సుర మైశయ్య వర్ని నుంచి హజీపూర్ వెళ్తున్నాడు. నిజామాబాద్ జిల్లా మల్యాపూర్ గ్రామ నివాసి పవర్ గజేందర్ (45) బాన్సువాడ పట్టణంలో విద్యుత్తు శాఖలో లైన్ మెన్ గా విధులు నిర్వహించి తిరుగు ప్రయాణం అయ్యాడు. నసురుల్లాబాద్ గండిలో రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరు రోడ్డుపై పడిపోయారు. ఆ సమయంలో వెనుకనుంచి వచ్చిన లారీ ఢీకొనడంతో గజేందర్ అక్కడికక్కడే మృతి చెందాడు. గాయాలపాలైన మైశయ్యను 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

29న మద్నూర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మద్నూర్

ఈనెల 29న మద్నూర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ సర్వీస్ సమావేశం శుక్రవారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో నిర్వహించనున్నట్టు రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ చాట్ల గోపాల్ మంగళశారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సంఘం వాటాదారులు ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు.

భారత జాగృతి ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు

నవతెలంగాణ-సదాశివనగర్



ప్రతిభచూపిన విద్యార్థినులకు బహుమతి అందజేత

చట్ట సభల్లో మహిళా రెజర్వేషన్ బిల్లు ఆమోదంపై భారత జాగృతి ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఉపన్యాస పోటీలను నిర్వహించారు. మంగళవారం కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని మర్కల్ సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాలలో జిల్లా లోని వివిధ కళాశాలల విద్యార్థినులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలల విద్యార్థినులు పాల్గొని ప్రసంగించారు. ఉపన్యాసంలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థినులు చట్ట సభల్లో రిజర్వేషన్ బిల్లు ఆమోదం పట్ల కలిగే ప్రయోజనాలు, మహిళల ప్రాధాన్యంపై ఉపన్యసించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఇందులో మొదటి బహుమతి మానస (మర్కల్ డిగ్రీ కాలేజ్) రెండవ బహుమతి ప్రత్యూష (మర్కల్ డిగ్రీ కాలేజ్) మూడవ బహుమతి మెహర్ జబీన్ గెలుపొందారు. అలాగే మరో రెండు కన్సోలేషన్ బహుమతులును వైష్ణవి, సానియా మహీన్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు అనంత రాములు, మహిళా అధ్యక్షురాలు బట్టు పద్మజా, జాగృతి సభ్యులు శ్రీరామ్ వెంకటేష్, కులకర్ణి చక్రధర్, సత్యనారాయణ, రాజు, న్యాయవాదులు ప్రియాంక, శభానా, సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.రాధిక, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

క్రీడల్లోనూ పాల్గొనాలి : డీఈవో

నవతెలంగాణ-ఆర్మూర్ (వేల్పూర్)

విద్యార్థులు చదువుతోపాట క్రీడలలో తప్పనిసరిగా పాల్గొనాలి అని జిల్లా విద్య శాఖ అధికారి దుర్గ ప్రసాద్ అన్నారు. 67వ స్కూల్ గేమ్స్ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ను మంగళవారం జిల్లా పరిషత్ హై స్కూల్ పడగల్ క్రీడా మైదానంలో (అండర్- 14, 17) అట్టహాసంగా ప్రారంభించినారు ఈ సందర్భంగా ముఖ్య అతిథి గా విచ్చేసిన డీఈవో మాట్లాడుతూ వాలీబాల్ జిల్లా క్రీడలు నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయ అభినందిస్తూ పాఠశాల పీఈటి మంచిర్యాల సురేష్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. 30 పాఠశాలలకు క్రీడా మెటీరియల్ అందజేయ డంలో సహకరించిన రాజ్ కుమార్ పీఈటీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు గ్రామ సర్పంచ్ వర్షిని రాజ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచందర్, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కే సంగీత్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా గణేశ్ నిమజ్జనం

నవతెలంగాణ-మద్నూర్

డోంగ్లి మండలంలోని మాదన్‌హిప్పర్గలో గణేశ్ నిమజ్జనం వైభవంగా నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమానికి ముందుగా గ్రామ సర్పంచ్ రాజు పటేల్ ఎంపిటిసి సభ్యులు సుభాష్ పటేల్ గణేష్ మండలి అధ్యక్షులు దత్తు పటేల్ గ్రామం మహిళలు యువకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లడ్డు వేలం పాట నిర్వహించగా.. గ్రామానికి చెందిన ఇరువంత్ తండ్రి బసవంతరావు అనే వ్యక్తి 15,201 రూపాయలకు దక్కించుకున్నారు. బ్యాండ్ బాజా భజంత్రీలతో నిమజ్జనంలో యువకులంతా పాల్గొని ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు.

గణేశ్ మండపం వద్ద అన్నదానం

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండల కేంద్రంలోని చిన్న గుడి లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద హిందూసేన ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హిందూ సేన ఆధ్వర్యంలో దాతలకు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హిందూ సేన సభ్యులు రవికుమార్, ప్రదీప్, ప్రసాద్ గౌడ్, మధు, రాజు, ప్రకాష్, విష్ణు, లక్ష్మీనారాయణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అమరులైన జవాన్‌ల కోసం స్మృతి వనం

నవతెలంగాణ-మాచారెడ్డి

మాచారెడ్డి మండలంలోని ఎల్లంపేట సోమార్ పేట నెమలిగుట్ట తండా రత్నగిరి పల్లి గ్రామాలలో మంగళవారం బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి పర్యటించారు. దేశ స్వతంత్ర్యం కోసం అమరులైన జవాన్‌ల కోసం దేశ రాజధానిలు శృతి వనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల యువకులు మహిళలు యువత అమృత కలశంతో పెద్దల నుండి మట్టి సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లడ్డూల వేలం

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణ ఆలయ ఆవరణంలో గణేష్ ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన షెత్కరి గణేష్ మండలి లడ్డు సేపులు శాలువా మూడింటిని వేలంపాట నిర్వహించారు. శత్కరి గణేష్ మండలి లడ్డు 28,888 రూపాయలకు మాజీ ఉపసర్పంచ్ ఆవార్వార్ హనుమాన్లు దక్కించుకున్నారు. సేపులు 7727 రూపాయలకు బండి వార్ గంగాధర్ దక్కించుకున్నారు. శాలువను 6000 రూపాయలకు గాన్లవార్ సాయి దక్కించుకున్నారు.

తెలంగాణ సాయుధ పోరాట ధీరవనిత చాకలి ఐలమ్మ



లింగంపేట్‌లో..

నవతెలంగాణ-లింగంపేట్



గాంధారిలో నివాళి అర్పిస్తున్న పలువురు

భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన ధీరవనిత నేటి సమాజానికి స్ఫూర్తి చాకలి ఐలమ్మ అని మాజీ ఎంపిపి ముదాం సాయిలు అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ 128 జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ ముందున్న చాకలి ఐలమ్మ విగ్రహనికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో విప్లవాగ్నిగా నిలిచి నిజాం నవాబు గుండెల్లో వణుకు పుట్టించిన తెలంగాణ సాయుధ పోరాట ధీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ రజకుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో ధోబి ఘాటు నిర్మాణానికి, ప్రతి మండల కేంద్రంలో రజకసంఘాల కోసం, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించేందుకు ఎమ్మెల్యే సురేందర్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు పోకల సాయిరాం, వార్డు మెంబర్లు మంగలిరాజు, రమేష్, నాగయ్య భారాస నాయకులు సందీప్, శివలాల్ సాయిలు, ప్రసాద్,గంగారాం పంచాయితీ కార్యదర్శి శ్రావణ్ కుమార్,బట్టు సాయిలు సిబ్బంది పాల్గొన్నారు.

గాంధారి : గాంధారి మండల కేంద్రంలో మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి ఎంపీపీ రాధ బలరాం, జెడ్పిటిసి శంకర్ నాయక్‌తో కలిసి గాంధారి సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు తూర్పు రాజు, పత్తి శ్రీనివాస్ , ఎఎంసి వైస్ చైర్మన్ రెడ్డిరాజు, ఉప సర్పంచ్ కొమ్ముల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల రజక సంఘం అధ్యక్షుడు కృష్ణ,రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం సాకలి ఐలమ్మ 128వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల రజక అధ్యక్షుడు సాకలి రాజన్న మాట్లాడుతూ సాకలి ఐలమ్మ భూమి కొసం భుక్తి కోసం దొరల పై తిరగ బడ్డ వీర వనిత అని కొనియాడారు. తిమ్మోజివాడి గ్రామాల్లో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాలర్పించారు. వజ్జపల్లి గ్రామంలో ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాలర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పొన్న స్వప, తిమ్మోజివాడి, ఎర్రం నర్సయ్య ,వజ్జపల్లి, పొన్న పెద్ద నర్సయ్య, శ్రీనివాస్, మల్లయ్య, అనిల్, బాలయ్య, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, మహేష్,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : చాకలి ఐలమ్మ 128 జయంతి వేడుకలు మద్నూర్ మండల కేంద్రంలో మంగళవారం నాడు చాకలి కులస్తుల మండల అధ్యక్షులు దేవిదాస్ ఆధ్వర్యంలో చాకలి వాడలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ సురేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ చేసిన సేవ భావాల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ కుటుంబ సభ్యులు గల్బెవార్ శివాజీ,కృష్ణ పటేల్,వార్డ్ నెంబర్ ఎరకల బలరాం, రజకుల అధ్యక్షుడు దేవిదాస్, ఆయనతో పాటు రజకులు విఠల్, సంగ్రామ్, కృష్ణ, సంతోష్, నాగరాజ్, సాయిలు, రాములు, మిగతా రజకసొదరులు పాల్గొన్నారు.

రజక ఫెడరేషన్ ద్వారా లోన్ ఇవ్వాలి

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి మండల కేంద్రంలో చిట్యాల చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలు మండల రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఐలమ్మ ఆశయాలను నెరవేర్చాలి అనే నినాధాలు చేశారు. అనంతరం మండల రజక సంఘం అధ్యక్షులు సాయి ప్రసాద్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ కేవలం రజకుల కోసమే కాకుండా బడుగు బలహీన వర్గాల అందరి కోసం పోరాటం చేసిన వీర వనిత అని అన్నారు. పోరాడితే పోయేదేమిలేదు బానిస సంకెళ్ల తప్ప అనే నినాదం స్ఫూర్తితో బడుగుబలహీన వర్గాల వారు ప్రశ్నిచడం నేర్చుకోవాలని అన్నారు. ప్రశ్నించిన నాడే హక్కులు పొందుతావని అన్నారు. రజకులకు తెలంగాణ ప్రభుత్వం రజక ఫెడరేషన్ ద్వారా ప్రతి రజకుడికి కనీసం ఒక లక్ష లోన్ లు పూర్తి సబ్సిడీ తో ఇవ్వాలని , గ్రామాలలో ఇస్త్రీ చెలుకునే రజకులకు అందరికి ఉచిత విద్యుత్ మీటర్ లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దాకాయి పర్వయ్య, సంగమేశ్వర్, బిక్కనూర్ సాయిలు, అన్నసాగర్ వేణు, శ్యామ్, బాలరాజు, శ్యామ్ , అరుణ్ ,దామోదర్ ,లక్షినారి స్వరూప పాల్గొన్నారు.

దోమకొండ : దోమకొండ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆమె విగ్రహనికి జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్,ఎంపీపీ శారదా పులా మాలలు వేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజలి, భిక్కనూర్ మాజీ వ్యవసాయ డైరెక్టర్ చైర్మన్ కుంచాల శేఖర్, వార్డు సభ్యులు కుర్రి వరలక్ష్మి, ఐరన్ లత, రజక సంఘం అధ్యక్షులు రాజు, నర్సింలు, మహేష్ రజక కుల సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 128 వ జయంతి వేడుకలు మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ బడుగు బలహీన వర్గాల అందరి కోసం పోరాటం చేసిన వీర వనిత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి : మండలంలోని పోసానిపేట్, రామారెడ్డి, మోషన్ పూర్ తోపాటు ఆయా గ్రామాల్లో మంగళవారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దశరథ్‌రెడ్డి మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ లాంటి ఎందరో మహనీయులు రజాకార్లతో పోరాడిన మహాయోధులని అన్నారు. ఆనాటి ఉద్యమ పటిమనే, తెలంగాణ ఉద్యమాల పూర్తిగడ్డ అని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మహేందర్ రెడ్డి, మంజుల కిషన్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కోటగిరి

కోటగిరి ఉమ్మడి మండలంలోని హంగర్గా ఫారం గ్రామంలో ఈ మధ్య గుండెపోటుతో మృతి చెందిన ఎస్ఎస్ టీవీ జర్నలిస్టు వహీద్ కుటుంబ సభ్యులకు కోటగిరి ప్రెస్ క్లబ్ తరఫున రెండు నెలల నిత్యవసర సరుకులతో పాటు 50 వేల ఆర్థిక సహాయం మంగళవారం అందజేశారు. పాత్రికేయ సభ్యులు, దాతల సహాయంతో సర్పంచ్ ఎజాజ్ఖాన్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు హనుమంతరావు, కృష్ణ, రాములు, రాము, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం, నిత్యావసర వస్తువులు అందజేత

నీల పంచాయతీ వాటర్ మెన్ మృతి

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీల గ్రామపంచాయతీ వాటర్ మిల్ గట్కపోశెట్టి (48) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై ఉదయ్ కుమార్ మంగళవారం తెలిపారు. పోశెట్టి కొన్ని రోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఈనెల 21న మద్యంలో పురుగుల మందు కలుపుకుని తాగాడు. కుటుంబీకులు ఆయన్ను జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

అంత్యక్రియలకు పదివేల రూపాయల అందజేత..

ఈ విషయం తెలిసిన వెంటనే గ్రామ కార్యదర్శి బి రాణి, సర్పంచ్ లలిత రాఘవేందర్ పదివేల రూపాయల నగదును అందజేశారు.

సమస్యలు పరిష్కరించాలి

స్పీకర్‌కు మధ్యాహ్న భోజన కార్మికుల వినతి

నవతెలంగాణ-బోధన్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ మంగళవారం బోధన్ మండల మధ్యాహ్న భోజన కార్మికులు స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. కోటగిరిలో జరిగిన కార్యక్రమంలో స్పీకర్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. బకాయి బిల్లులు మంజూరు చేయాలని, పెంచిన వేతనాలను గత సంవత్సరం ఏప్రిల్ నుండి అమలు చేయాలని ,ఆరోగ్య భద్రత కల్పించాలని, ఒక్క విద్యార్థికి స్లాబ్ ధర 25 రూపాయలు పెంచాలని, గ్యాస్, గుడ్లను ప్రభుత్వం సప్లై చేయాలని, వంట పాత్రలు ఇవ్వాలని, వంట చేసుకోవడానికి షెడ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని స్వచ్ఛంద సంస్థలకు అందించవద్దని కోరారు. స్పీకర్‌ను కలిసిన వారిలో మధ్యన భోజన కార్మిక సంఘ నాయకులు రూప, పుష్ప, సుభద్ర, ఈశ్వరి, లక్ష్మి గంగమణి, భూమయ్య భూమా, తదితరులున్నారు.

ప్రొసీడింగ్ కాపీ అందజేత

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

నిజామాబాద్ రూరల్ ఎంఎల్ఏ బాజిరెడ్డి గోవర్ధన్ నివాసం నిజామాబాద్‌లో యస్సీ మాదిగ కమ్యూనిటీ హాల్ మిగులు పని కొరకు 7.50 లక్షల రూపాయల ప్రొసిడింగ్ కాపీని అందజేసి నట్లు కేశ్ పల్లి సర్పంచ్ మహేశ్వర్ తెలిపారు. కార్యక్రమంలో యంపీటీసి మున్నూరు గంగాధర్, కేశ్ పల్లి గ్రామశాఖ అధ్యక్షులు మున్నూరు భూమన్న, గ్రామ మాదిగ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతుకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న మంత్రి వేముల

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలో రూ.1.95 కోట్లతో (ముప్కాల్ నుండి మెండోరా) వరకు బిటి రోడ్డు రినివల్ పనులకు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నారని, అందులో భాగంగానే ప్రతి పల్లెల్లో ప్రధాన రోడ్లకు నిధులు కేటాయిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు గుర్తుచేశారు. రానున్న ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావడం ఖాయం అంటూ వ్యాఖ్యానించారు. అనంతరం మెండోరా మండల కేంద్రంలో ఎఅభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలకు వెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి, ఎంపీపీ సామ పద్మ వెంకట్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ నర్సారెడ్డి, టౌన్ అధ్యక్షులు పెంటు గంగాధర్, వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, ఉప సర్పంచ్ బ్రమ్మదండి సువర్ణ లింగం, కో ఆప్షన్ సభ్యులు మునిరోద్దీన్, నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

అవుట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని బైక్ ర్యాలీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో అవుట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ 9వ రోజులో భాగంగా మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీలో సౌత్ క్యాంపస్, మెయిన్ క్యాంపస్ సౌత్ క్యాంపస్ సారంగాపూర్ ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బికోజి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, గతంలో సీఎం కేసీఆర్ హామీ మేరకు వెంటనే ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రవీందర్ నాయక్, శ్రీధర్, గులాబ్, బబ్లు, తిరుపతి, దిగంబర్, సురేష్ రెడ్డి, సుధీర్, క్రాంతి సుభాన్ రావు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు వితరణ

నవతెలంగాణ-ఆర్మూర్

రోటరీ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు పట్వారి గోపికృష్ణ అధ్యక్షతన పట్టణంలోని రామ్ మందిర్ పాఠశాలలోని విద్యార్థులకు భోజన పల్లాలు మంగళవారం వితరణ చేశారు. ఈ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి రోటరీ క్లబ్ సభ్యులు రాధా కిషన్ 100 ప్లేట్స్ వితరణకు సహాయం చేయడం స్ఫూర్తిదాయకమని అన్నారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చలం, కార్యదర్శి పట్వారి తులసి, కోశాధికారి లక్ష్మీనారాయణ ప్రాజెక్ట్ ఛైర్మన్ రాధా కిషన్,రోటరీ సభ్యులు పుష్కరావు, గోనె దామోదర్ ,నరేష్ ,నరేందర్, రాస ఆనంద్, జక్కుల విగ్నేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంటల నమోదు పరిశీలన

నవతెలంగాణ-బాల్కొండ

మండలకేంద్రంలో పంటల నమోదును జిల్లా వ్యవసాయ అధికారి వాజీద్ హుస్సేన్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిఏఓ మాట్లాడుతూ.. వానాకాలానికి సంబంధించి వరి మొక్కజొన్న, సోయాబీన్, పసుపు, ఇతర పంటలను గ్రామం, రైతు పంట సర్వే నెంబర్ వారీగా పంటల నమోదును ఏఈవోలు చేశారని తెలిపారు. ఖచ్చితమైన పంటల నమోదు చేయడం వల్ల ఆయా పంటల విస్తీర్ణం, దిగుబడులు అంచనా వేయడం జరుగుతుందని అన్నారు. తద్వారా మార్కెటింగ్ ప్రణాళికలను ప్రభుత్వం తయారు చేస్తుందని తెలిపారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల దృశ్యా వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ అధిక దిగుబడులు పొందాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేందర్ రెడ్డి, ఏఈఓ రుచిత, ఏఈఓ నిహారిక, రైతులు పాల్గొన్నారు.

సాయి టెక్నికల్ ఇనిస్టిట్యూట్లో ఉచిత శిక్షణ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని సాయి టెక్నికల్ ఇన్స్టిట్యూట్ - లో తల్లిదండ్రులు లేని నిరుపేద విద్యార్థులు , నిరుద్యోగ యువతి, యువకులకు , ఉచిత శిక్షణను ఇస్తామని ఇనిస్టిస్యూట్ డైరెక్టర్ జక్కుల రాజేందర్ యాదవ్ మంగళవారం తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధి, వృత్తి నైపుణ్యత పెంపొందిచుకోవాలని అన్నారు. కేవలం 30 రోజుల షార్ట్ టైం పీరియడ్‌లో శిక్షణ ఇచ్చి వందశాత ఉపాధి కల్పిహింస్తున్నామని తెలిపారు. ఆధార్ కార్డు జిరాక్స్, పదవ తరగతి మెమో, 03 ఫొటోస్, ధ్రువపత్రాలతో మహాలక్ష్మి కాలనీ క్షత్రియ జూనియర్ కళాశాల పక్కన, సాయి సురక్ష పిల్లల హాస్పిటల్ పైన సంప్రదించాలని తెలిపారు. వివరాలకు ఈ నంబర్లకు 8985853375,6281510358 కాల్‌చేయాలని, వచ్చే నల ఒకటో తారీకు చివరి తేదీ అని చెప్పారు.

ఆశావర్లతో వెట్టిచాకిరీ చేయించడం సిగ్గుచేటు

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్
- తహసిల్దార్‌కు సమ్మె నోటీసు అందజేసిన ఆశాకార్యకర్తలు

నవతెలంగాణ-విలేకరులు



ఎడపల్లిలో..



మాట్లాడుతున్న నూర్జహాన్

ఎడపల్లి:మండల ప్రజా పరిషత్ కార్యదర్శి ఆవరణంలో ఆశ వర్కర్లు చేపట్టిన సమ్మెబాట మంగళవారానికి రెండో రోజుకు చేరుకుంది. తమ సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందని ఆశ వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు ఏనుగు రాజమణి అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో తమ న్యాయమైన సమస్యల డిమల పరిష్కరంకోసం సమ్మె చేపట్టామన్నారు. 15 ఏండ్లుగా ప్రభుత్వం నిర్వహించే ప్రతి కార్యక్రమాలలో తాము పాల్గొంటున్నప్పటికీ ఆశ వర్కర్లపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నెలకు సుమారు 18వేల రూపాయల ఫిక్స్డ్ వేతనంతోపాటు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మండల ఆశ వర్కర్ల సంఘం అధ్యక్షురాలు పంచశీల విజయ, కుంట అనిత అనసూయ, విజయలక్ష్మి, పద్మ, స్వరూప, అబ్బవ్వ, ఆయా గ్రామాల ఆశ వర్కర్లు సమ్మెలో కూర్చున్నారు.

కమ్మర్‌పల్లి:ఆశ వర్కర్లకు పారితోషకాలను రూ.18వేలకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మెలోకి వెళు న్నామని తెలియజేస్తూ తహసిల్దార్ రమేష్ కు మండల ఆశా కార్యకర్తలు మంగళవారం సమ్మె నోటీసు అందజేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ చౌట్‌పల్లి సెక్టార్ అధ్యక్షురాలు శాంతి మాట్లాడుతూ... గతంతో పోలిస్తే ఈ కాలంలో ఆశ వర్కర్లకు పని భారం పెరిగిందని, పారితోషకాలు లేని అనేక అదనపు పనులు ప్రభుత్వం ఆశలతో చేయిస్తుందని అన్నారు. పనిపెంచి కేవలం రూ.9,750 పారితోషకాలు మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. అనంతరం 18 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని, సమ్మె నోటీసు తహసిల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ చౌట్‌పల్లి సెక్టార్ సభ్యులు లావణ్య, సంధ్య, మమత, లత, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటగిరి:మండల కేంద్రంలో సమ్మె నిర్వహిస్తున్న ఆశా వర్కర్లకు సిఐటియు జిల్లా కార్యదర్శ నూర్జహాన్ సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలు అందించిన వర్కర్లకు జీతాలు పెంచకపోవడం, వెట్టి చాకిరి చాకిరి చేయించుకోవడం ప్రభుత్వ అసమర్ధతకు నిలువుటద్దమన్నారు. ప్రభుత్వం పనికి తగ్గ వేతనం అందించాలని తెలిపారు. చాలీచాలని జీతాలతో జీవితాలు నెట్టుకొస్తున్న సామాన్యులు ఆశా వర్కర్ల న్యాయపరమైన డిమాండ్ నెరవేర్చాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు శంకర్. తదితరులు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లిలో..

అన్నివర్గాల అభ్యున్నతికి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాం

- ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి



రూరల్ ఎమ్మెల్యేను కలిసిన పలువురు

అన్ని కులాలు, వర్గాల ప్రజల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టామని, అన్ని వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారని, ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు.మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని డిచ్ పల్లి మండలం, ఇందల్వాయి మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశారు.డిచ్ పల్లి మండలం లోని రాంపూర్ డి గ్రామానికి చెందిన ఈర్ల సంఘానికి, ఎస్సీ మాదిగ సంఘానికి, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌కు రూ.5 లక్షల చొప్పున ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. గొల్లపల్లికి చెందిన మోటటి రెడ్డి సంఘానికి 10 లక్షల ప్రొసిడింగ్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఒలింపిక్ జిల్లా ఉపాధ్యక్షులు, దర్పల్లి జడ్పీ టీసి బాజిరెడ్డి జగన్ మోహన్, సర్పంచ్ జి నరేష్, పాపాయి తిరుపతి, ఉప సర్పంచ్ గోల్ల శ్రీనివాస్, ఎంపిటిసి బాబు రావు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పులి శ్రీనివాస్, సామాజిక కార్యకర్త పులి సాగర్, పులి వసంత, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బిజెపి నుండి బీఆర్ఎస్‌లోకి..

బీఆర్ఎస్ పార్టీలోకి డిచ్ పల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నివాసంలో పార్టీలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీ లో చేరుతున్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో పెద్దల రాజు, మారం సాయిలు, కే సాయన్న, మేకల శ్యామ్ రావు తో పాటు మండల పార్టీ అధ్యక్షులు చింత శ్రీనివాస్ రెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ లింగం యాదవ్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, మండల నాయకులు సర్పంచులు, ఉపసర్పంచులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాల్లో సరుకులు పంపిణీ

నవతెలంగాణ - బోధన్

అంగన్వాడి టీచర్లు, ఆయాలు వారి సమస్యల పరిష్కారం కోసం సమ్మె నిర్వహిస్తున్నారు. దాంతో కేంద్రాల పరిధిలోని లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా మంగళవారం సిడిపిఓ జానకి బోధన్ పట్టణంలోని అంగన్వాడి కేంద్రంలో సరుకులను పంపిణీ చేశారు. ప్రతి సెంటర్‌లో గర్భవతులు, బాలింతలు, స్కూల్ పిల్లలకు బాలామృతం పంపిణి చేశారు. ఇంటింటికి ఫుడ్ ఇవ్వడం జరిగిందని సీడీపీఓ జానకి తెలిపారు. శక్కర్ నగర్ 34 వార్డులో సూపర్ వైజర్ ఆసియా సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ రాధిక పాల్గొన్నారు.



చంద్రబాబును విడుదల చేయాలి

నవతెలంగాణ-వర్ని



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలని మంగళశారం మండల కేంద్రంలో టిడిపి పార్టీ నాయకులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను ఐటి రంగంలో అభివృద్ధి చేసింది చంద్రబాబు అని అన్నారు. అయన పై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేసి, విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో మండల అధ్యక్షులు ఇందూర్ సాయిలు, నేమాని వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ జిల్లా కార్యదర్శిగా రవీందర్

నవతెలంగాణ-వర్ని

మండలంలోని గోకుల్‌దాస్ తండా గ్రామానికి చెందిన టి. రవీందర్ కు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా కార్యదర్శిగా నియామక పత్రం ను నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా ఓబీసీ అధ్యక్షులు డి. రాజా నరేందర్ గౌడ్, టిపిసిసి ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హందాన్ , రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామర్తి గోపికృష్ణ నియామక పత్రం అందజేశారు. పార్టీ బలోపేతం కు కృషి చేస్తానని రవీందర్ అన్నారు. కార్యక్రమంలో మండల కిసాన్ ఖేత్ అధ్యక్షుడు శనిగరం కిషన్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు శంషుద్దీన్, వడ్డే నాగేష్, తదితరులు ఉన్నారు.

ప్రపంచ పసుపు సమ్మేళనానికి తరలిన ప్రతినిధులు

నవతెలంగాణ- జక్రాన్‌పల్లి

ప్రపంచ పసుపు సమ్మేళనానికి జయం కెపిఎం పసుపు రైతుల ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధులు వెళుతున్నట్లు మనోహరాబాద్ మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా నిజమాబాద్ రైల్వే స్టేషన్ లో తిరుపతిరెడ్డి మాట్లాడుతూ... జయం కేపిఎం పసుపు రైతుల ఉత్పత్తిదారుల సంఘం నుండి ఎన్సిడిఎక్స్ కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆధ్వర్యంలో(నేషనల్ మరియు డెరివేటివ్స్ ఎక్స్చేంజ్ లిమిటెడ్)గ్లోబల్ టర్మరిక్ కాన్ఫరెన్స్ ప్రపంచ పసుపు సమ్మేళనం " బాంబేలో పోవై లేకు అనే ప్రాంతంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సమ్మేళనానికి జక్రాన్‌పల్లి మండలం మనోహరాబాద గ్రామానికి చెందిన పాట్వారు తిరుపతిరెడ్డి, ధర్పల్లి మండలం మైలారం గ్రామ చెందిన కొలీ రాజు వెళ్తున్నారని తెలిపారు.

గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. ఉప్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. రాజన్న, కమ్మర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. సాయన్న, హాస కొత్తూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డిఎల్ ఎన్ చారి, కోన సముందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బి. మధుపాల్, కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రాంప్రసాద్ లను సన్మానించారు. మండల విద్యాధికారి ఆంధ్రయ చేతుల మీదుగా శాలువాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు కిషన్, డివిజన్ అధ్యక్షులు శంకర్ గౌడ్, ఉపాధ్యాయులు వేణు, మాసం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకోటాలో ఉద్యోగాలు పొందిన వారికి సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని విజయ హైస్కూల్ నందు హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా కోటలో ఆర్మీ ఆర్టిలరీ హైదరాబాద్ సెంటర్‌కి ఎంపికైన రంజిత్, ఆర్మీ అగ్నిపత్ కు ఎంపికైన గోపాల్‌ను హాకీ అసోసియేషన్ అధ్యక్షులు విశాఖ గంగారెడ్డి , జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ, కోశాధికారి పింజ సురేందర్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కోశాధికారి రాజేందర్, బాల్ బాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి బి. శ్యామ్, హాకీ సంఘ బాధ్యులు డి.చిన్నయ్య, సంతోష్ ఠాకూర్, సడక్ నాగేష్, వ్యాయామ ఉపాధ్యాయులు సురేష్, ధర్మలు పాల్గొన్నారు. తుంపెల్లి గ్రామానికి చెందిన హాకీ క్రీడాకారులు ఆర్మీలో ఉద్యోగాలు పొందేందుకు ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయుడు సడక్ నగేష్‌ను అభినందించారు.

మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ

- రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి
- తెలంగాణ స్ఫూర్తి ప్రదాత చిట్యాలలి ఐలమ్మ
- పోచారం శ్రీనివాస్ రెడ్డి
- జయంతి సందర్భంగా ఘన నివాళులు

నవతెలంగాణ-విలేకరులు

కమ్మర్‌పల్లి):చాకలి(చిట్యాల) ఐలమ్మ జయంతి సందర్భంగా వేల్పూర్ మండల కేంద్రంలో ఆమె విగ్రహానికి రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వెట్టి చాకిరికి వ్యతిరేకంగా, బానిసత్వ విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ధీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమె పోరాట స్ఫూర్తిని చాటేలా అధికారికంగా జయంతి, వర్ధంతిని నిర్వహిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్మూర్ ఎసిపి జగదీష్ చందర్, రైతు నాయకుడు కోటపాటి నర్సింహనాయుడు, పలువురు రజక నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బాల్కొండ :వేల్పూర్‌లో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన చాకలి ఐలమ్మ జయంతిలో బాల్కొండ రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రజక యూత్ ప్రధాన కార్యదర్శి మీర చంద్రశేఖర్,కుల పెద్దలు సల్లగరిగె పోషన్న, మీర నర్సయ్య, లోచారం గణేష్, సంగెం సాహెందర్ పాల్గొన్నారు.

కంఠేశ్వర్:నిజామాబాద్‌నగరంలోని వినాయక నగర్‌లో హనుమాన్ జంక్షన్ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద బిసి సంక్షేమ సంఘం నాయకులు నివాళ్లు అర్పించారు. బీసీలు తిరగబడితే దేన్నైనా సాధించవచ్చని ఐలమ్మ చరిత్రే నిదర్శమని సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు.

ఆమె బాటలో పయనించి బీసీలు తమ హక్కులను సాధించుకుంటారని అన్నారు. కార్యక్రమంలో నరాల సుధాకర్, ధర్మసం దేవేందర్, నారాయణరావు నాని, కొయ్యాడ శంకర్, కరిపె రవిందర్, శ్రీలత, చంద్రమోహన్, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

బోధన్:మలిదశ తెలంగాణ పోరాట యోధురాలు చిట్యాల చాకలి ఐలమ్మ జయంతిని బోధన్ ఉమ్మడి మండలంలో ఘనంగా నిర్వహించారు. సాలూర మండల కేంద్రంలోని రజక సేవా సంఘం ఆధ్వర్యంలో నాయకులు సాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. రజాకార్ల దోపిడిపై, దౌర్జన్యాలపై, భూస్వాముల ఆగడాలపై ఆమె ఎదిరించిన తీరును వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళ, ఏఎంసి వైస్ చైర్మన్ సాలుర షకీల్, ఎంపీటీసీ సవిత, సొసైటీ చైర్మన్ అల్లే జనార్ధన్, ఐడిసిఎంఎస్ డైరెక్టర రాజా గౌడ్, గ్రామ పెద్దలు వెంకట్ పటేల్, సింగడి పాండు, అల్లె రమేష్ ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు లింబూరి లక్ష్మణ్, రజక సేవా సంఘం అధ్యక్షులు మల్లెపూల లక్ష్మణ్, బీఆర్ఎస్ సాలూర మండల నాయకులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి:ఇందల్ వాయి మండల కేంద్రంతోపాటు ఎల్లారెడ్డిపల్లిలో రజకసంఘం సభ్యులు ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆర్మూర్ :బిజెపి నాయకులు ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . కార్యక్రమంలో పైడి రాకేష్ రెడ్డి, పాలెపు లతా రాజు, అనిల్ కుమార్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. చాకలి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం చేసిన పోరాటం తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ.. అని మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినిత పవన్ అన్నారు. వైస్ చైర్మన్ మునుభాయ్, కౌన్సిలర్ భాగ్య శివ, రజక సంఘ కమిటీ సభ్యులు, భారత జాగృతి నియోజకవర్గ నాయకులు శ్రీనివాస బాలు తదితరులు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లి : వేల్పూర్‌లో నివాళ్లు అర్పించిన మంత్రి, రజక సంఘాల నాయకులు

ఆలూర్ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో మోతే భోజన్న, సర్పంచ్ కళ్లెం మోహన్, ఎంపీటీసీ లక్ష్మి మల్లేష్, వైస్ ఎంపీపీ చిన్నారెడ్డి, బిజెపి నాయకురాలు విజయభారతి, బిజెపి ఆలూర్ మండల అధ్యక్షులు గిరీష్, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి:తెలంగాణ స్ఫూర్తి ప్రదాత స్వర్గీయ చాకలి ఐలమ్మ అని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించుకుంటుందని , పతి గ్రామంలో దోబీగాట్ల ఏర్పాటు చేసిందని తెలిపారు. ఉచితంగా ఐరన్ షాపులకు కరెంటు సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. రజాకార్లకు, దొరలపాలనకు చరమగీతం పాడిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, సర్పంచ్ పత్తి లక్ష్మణ్, జెడ్పీటీసీ శంకర్ పటేల్ రజక సంఘ జిల్లా నాయకులు శంకర్, రమేష్, మండల నాయకులు పెంటయ్య, కాశీరాం, శ్రీను, శివ తదితరులు పాల్గొన్నారు.

నందిపేట్ :మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పులా మాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో మండల్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి వై ఎస్ గంగాధర్ ,మైనార్టీ అధ్యక్షులు ఇసుబ్, ఆర్మూర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బైండ్ల ప్రశాంత్, ఎడ్డిగారి నిఖిల్, యూత్ కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు పీరాజి నాగరాజ్ ,ఉపాధ్యక్షులు ఎర్రం పవన్ పాల్గొన్నారు.



కోటగిరి : మాట్లాడుతున్న స్పీకర్ పోచారం



బోధన్ : సాలూరలో



ఆర్మూర్ : నివాళ్లు అర్పిస్తున్న పైడిరాకేష్‌రెడ్డి, నాయకులు

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కోనాపూర్‌లో మంగళవారం పలు బాధిత కుటుంబాలను కాంగ్రెస్ నేత ముత్యాల సునీల్ కుమార్ పరామర్శించారు. టేకుల రాజం అనారోగ్యంతో ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. నవీన్ అనే బాలుడు కొద్దిరోజుల క్రితం ప్రమాదవశాత్తు వాగులో పడి చనిపోయాడు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకేట రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్, సింగిల్ విండో మాజీ చైర్మన్ చిన్నారెడ్డి, నాయకులు పాలెపు నరసయ్య పాల్గొన్నారు.

జోగేందర్ కవాడేకు ఆహ్వానం

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు ఆనంపల్లి ఎల్లయ్య ఆధ్వర్యంలో నాగపూర్‌లోని ఎక్స్ ఎంపీ పీపుల్స్ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు జోగేందర్ కవాడె ని కలిసి నిజాంబాద్ లో అక్టోబర్ లో జరిగే మాలల సింహగర్జనకు ఆహ్వానించారు. సమావేశానికి రావడానికి ఆయన అంగీకరించారని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అనంపల్లి ఎల్లయ్య మంగళవారం తెలిపారు. సమావేశంలో జిల్లా మాల మహానాడు అధ్యక్షులు ఆనంపల్లి ఎల్లయ్య, ఉపాధ్యక్షులు బత్తుల కిష్టయ్య బుద్ధిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు అశోక్ భాగ్యవం, జిల్లా అధ్యక్షులు దయానంద్ సోలంకి. రాజు పాల్గొన్నారు.

అంగన్వాడి వ్యవస్థపై రాసిన పుస్తకం ఆవిష్కరణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలోని రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్టర్ దేవిదాస్ సక్పాల్ రచించిన తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలులో అంగన్వాడీ టీచర్ల పాత్ర అనే అంశంపై శాస్త్రీయ ఆధారాలతో గణాంకాలను ఉపయోగించి రచించిన పుస్తకాన్ని యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదగిరి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ యాదగిరి మాట్లాడుతూ.. తెలంగాణ యూనివర్సిటీ లో అర్థశాస్త్ర విభాగంలో డాక్టరేట్ పూర్తి చేసి వర్తమాన సమాజానికి ఉపయోగపడే అంగన్వాడి టీచర్ల సమస్యలపై సమగ్రంగా అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి దిక్సూచిగా, కరదీపికగా ఉపయోగపడే పుస్తకాన్ని రాయడం అభినందించ దగిందాన్నరు. ఈ పుస్తకానికి అర్థశాస్త్ర విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ పాఠ్య ప్రణాళికా సంఘం అధ్యక్షులు డాక్టర్. ఏ. పున్నయ్య సంపాదకత్వం వహించి మెరుగులు దిద్దారు. పుస్తకావిష్కరణలో పూర్వ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ నసీం, తెలుగు విభాగం ప్రొఫెసర్ డాక్టర్ త్రివేణి, అర్థశాస్త్ర విభాగంలో సీనియర్ ప్రొఫెసర్లు నాగరాజు పాత, బయోటెక్నాలజీ విభాగం సీనియర్ ప్రొఫెసర్ ప్రవీణ్ మామిడాల, కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాస్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ అడికే నాగరాజు, బాలకిషన్, గంగా కిషన్, తదితరులు పాల్గొన్నారు. పుస్తకాన్ని ఐఎస్‌బిఎన్ నెంబర్ తో అందించిన రిస్మా పబ్లిషర్స్ దర్భాంగ, బీహార్‌కు దేవిదాస్ కృతజ్ఞతలు తెలిపారు.

తేజశ్రీ హత్య ప్రయత్నంపై నిరసన ర్యాలీ

- 29న జక్రాన్‌పల్లి బంద్ నిర్వహిస్తాం

ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



ఆందోళన చేస్తున్న నాయకులు

తేజ శ్రీ హత్యా ప్రయత్నం చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈనెల 29న జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో బందద్ నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కనుక ప్రమోద్ గ్రామ ప్రజలను కోరారు. మండల కేంద్రంలో యువతిపై దాడి చేసిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ ఎఫ్, పిడిఎస్యు, సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అమ్మాయికి న్యాయం చేయాలని, నిందితుని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ చేపట్టి వెంటనే శిక్షించాలి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ, చీఫ్ గెస్ట్ ఎంఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ, సిపిఐ (ఎం ఎల్) ప్రజా పంథా ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి దేవారం, ఆల్ గొట్ సాయన్న, ఎమ్మార్పీఎస్ జనరల్ జిల్లా సెక్రెటరీ రాజేష్, పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్, ఎం ఎస్ ఎఫ్ తెలంగాణ యూనివర్సిటీ అధ్యక్షులు దినేష్, ఎంఎస్ఎఫ్ తెలంగాణ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ ఉత్పతులకు మద్దతు ధర ఇవ్వండి

ఎఫ్‌పిఓమహాజన సభలో ఆకుల పాపయ్య

నవతెలంగాణ-డిచ్‌పల్లి

వ్యవసాయ ఉత్పతులకు మద్దతు ధరలు ప్రభుత్వాలు చెల్లించాలని ఎఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు ఆకుల పాపయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఇందూరు డిచ్‌పల్లి రైతు ఉత్పత్తి దారుల సంఘం ఎఫ్ పి ఓ మహాజన సభ నడపల్లి లోని రైతు వేదికలో చైర్మన్ మచర్ల నాగయ్య అధ్యక్షణ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆకుల పాపయ్య మాట్లాడుతు రైతులు దేశవ్యాప్తంగా 10 వేల ఎఫ్‌పిఓలుగా ఏర్పడుతున్నాయని అన్నారు. ఇందూర్ డిచ్ పల్లి ఎఫ్‌పిఓ చెరుకు ఉత్పత్తి ఆధారితంగా ఏర్పడినందున రైతులు చెరుకు, పంచదార, బెల్లం తయారీకి వెళ్ళవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. అన్ని రకాల పంటలను వాటి ఉత్పత్తులను రైతులే వ్యాపారం చేసుకొని లాభసాటి ధరలు అందుకోవచ్చని అన్నారు. ప్రభుత్వాలు మధ్యదళారీ వ్యవస్థను నిలవరించినప్పుడే రైతు నిలబడే రోజులస్తాయని తెలిపారు. ఎఫ్‌పిఓ ఉన్న ప్రాంతంలో ఏయే పంటలు పండుతాయో వాటికీ అవసరమైన అన్ని రకాల సబ్సిడీతో రైతులకు అందించి ప్రభుత్వం ప్రోత్సహం ఇవ్వాలని ఆయన అన్నారు. చైర్మన్ ఎం నాగయ్య మాట్లాడుతూ ఎఫ్ పి ఓ లద్వారా రైతులకు ఖరీఫ్ సీజన్ ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు మార్కెట్ రేటు కన్నా తక్కువ ధరలకే నేరుగా కంపని ద్వారా రైతులకాందించడం జరిగిందని వివరించారు. ఈమహాజన సభలో సిరికొండ చైర్మన్ శ్రీనివాస్, డైరెక్టర్లు వేల్పూర్ భూమయ్య, పెంటయ్య, పద్మ, రాజన్న, వెంకట్ రెడ్డి, నంబ్యాన్ కోర్డినేటర్ థామస్ మోడీ, ఆర్గనైజర్ రాజలింగం, సిఈఓ అఖిల, వి సాయినాథ్ సూర్యరెడ్డి, ఎరన్న కృష్ణారెడ్డి, గంగి సాయిలు, దాస్, దేవస్వామి, శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

కృష్ణవేణి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులు ఇటీవల నిర్వహించిన మండల స్థాయి అండర్ 17 కబడ్డీ ఆటల పోటీల యందు ప్రణీత్,, శివ కాంత్ రెడ్డి ఎంపికయ్యారని త్వరలో జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని ప్రిన్సిపాల్ ఎండి మమ్మద్ మీనాజ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్, పీఈటీ గంగాధర్ ,ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహార కిట్స్ అందజేత

నవతెలంగాణ-కంఠేశ్వర్

టీబీ ముక్త్ భారత్‌లో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని టిబి సెంటర్ లో క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహార కిట్స్ ని సూర్య హెల్త్ ఆర్గనైజషన్ డైరెక్టర్ సూర్య భగవాన్ అందించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యాధికారి డాక్టర్ సుదర్శనం మాట్లాడుతూ.. టిబి వ్యాధితో బాధ పడుతున్న వారికీ న్యూట్రీషియన్ కిట్స్ ఇవ్వడానికి ముందుకు వచ్చిన సూర్య హెల్త్ ఆర్గనైజషన్ ని అభినందించారు. 40మందికి కిట్స్ ని అందజేశాస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా టిబి కోఆర్డినేటర్ రవిగౌడ్,లయన్స్ క్లబ్ సెక్రటరీ వివేకానంద, ధనుంజయ్ ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

వృద్ధులకు సంచార వాహన వైద్య సేవలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా వృద్ధులకు ఉచిత సంచార వాహన వైద్య సేవలను నిజామాబాద్ జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు మంగళవారం ప్రారంభించారు. సంచార వాహనం ఏర్పాటు చేయాలన్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు ఆదేశాల మేరకు ప్రారంభించామన్నారు. ఈ సంచార వాహనం ద్వారా మల్లారం తండాలో 28మంది వయో వృద్ధులకు డాక్టర్ ఆశిష్ రాజ్ బిపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ నిజామాబద్ మండల్ కమిటీ సభ్యుడు చికోటి రవి, ఉప సర్పంచ్ రవి , వైస్ ఎంపిపి సాయిలు, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, పిఆర్‌ఓ బొద్దుల రామకృష్ణ ఆశా సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను, సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలి

- డిఆర్డిఓ, డిఆర్డిఏ పీడీ చందర్ నాయక్



నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, సబ్సిడీ లను సద్వినియోగం చేసుకుని కుటుంబ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని డిఆర్డిఓ, డిఆర్డిఏ పిడి చందర్ నాయక్ అన్నారు. మంగళవారం ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి గ్రామంలో మహిళా సంఘాల కు అందజేసిన రుణాలతో నెలకొల్పున్న వివిధ రకాల ఎంటర్ ప్రైజేస్ దుకాణాలను, ఎలక్ట్రానిక్ అటో నుఎంపిడిఓ రాములు నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా పిడి చందర్ నాయక్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఫుడ్ ప్రాసెస్ స్కీమ్ లో 35 శాతం సబ్సిడీ ఉంటుందని తెఉలిపారు. ప్రధాన మంత్రి ఫుడ్ ప్రాసెస్ స్కీమ్ లో బాగంగా ఇంక అనేక రకాల పథకాలు ఉన్నాయని అవసరం ఉన్నావారు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమం తిర్మన్ పల్లి ఎంపిటిసి చింతల దాస్, ఎపిఎం సువర్ణ, సిసి లు ఉదయ్ కుమార్, గోవింద్, అనురాధ,కవిత మెకల పద్మ దోంతుల శ్రీనివాస్ గుప్త, ద్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సూక్ష్మ తరహా రుణాలు ఇస్తాం

- అసైన్డ్ భూములపై రూణాలు ఇవ్వాలని తీర్మానం
- సొసైటి చైర్మెన్ గోవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి



మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి

జిల్లాలోనే బెస్ట్ సహకార సంఘంగా ఏర్పడటానికి రైతులతో కలిసి పాలకవర్గం కృషి చేస్తుందని, సహకార సొసైటీ లో సూక్ష్మ తరహా రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని సహకార సొసైటి చైర్మన్ చింతల పల్లి గోవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందల్ వాయి మండలంలోని ఇందల్ వాయి గ్రామం 99వ మహాజన సభా ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా సొసైటీ సిఈఓ ఉప్పల్ వాయి రతన్ అరు నేలల వ్యవధిలో సహకార సొసైటీ కి వచ్చిన జమా ఖర్చులను చదివి వినిపించారు. అసైన్మెంట్ భూములు,ఇతర భూములకు గతంలో రుణాలను అందజేశామని తెలిపారు. నిబంధనల మేరకు నేడు పట్ట భూములకు మాత్రమే రూణలను అందజేస్తున్నామని అన్నారు. అన్ని భూములకు రూణలను అందజేయడానికి ఏకగ్రీవంగా తీర్మానించారని చైర్మన్ చింతల పల్లి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఇందల్ వాయి సహకార సొసైటీ లో 695 మందికి రైతులకు గాను కోటి50 లక్షల రూపాయలు రుణమాఫీ అయ్యిందని, మిగిలిన వారికి త్వరలో మాఫీ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. నూతనంగా రుణాలు ఎకరానికి 45వేల చొప్పున అందజేస్తామని చెప్పారు. సొసైటి అధ్వర్యంలో ఒక పెట్రోల్ బంక్, లేక ఒక పెద్ద రైస్ మిల్ నెలకొల్పడానికి అవకాశం వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మారుతి, డిసిసిబి డైరెక్టర్ కోరట్ పల్లి అనంద్,చిలువెరి దాస్, లోకాని గంగారాం, డైరెక్టర్లు, పిఎసిఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గల్ఫ్ బాధితునికి సురేందర్ సహాయం

నవతెలంగాణ-వర్ని

గల్ఫ్ వెళ్లిన మోస్రా గ్రామ చెందిన యువకుడు జూపల్లి నరేందర్ యాదవ్‌కు అక్కడ సరైన ఉద్యోగం, జీతం అందక మనుగడ సాగడం కష్టం అయ్యింది. ఈ విషయం కుటుంబ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్ రెడ్డి తెలిపారు. ఆయన అక్కడఉన్న తన స్నేహితులతో మాట్లాడి, సొంత ఖర్చులతో దేశానికి రప్పించారు.ఈ సందర్భంగా నరేందర్ యాదవ్ వచ్చిన వెంటనే పోచారం సురేందర్ రెడ్డి నేరుగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఆయనతోపాటు చందూర్ ప్యాక్స్ చైర్మన్ ప్యారం అశోక్, సాయిలు, తదితరులున్నారు.యన్ను

చేపల వేటకు వెళ్లి ఒకరు మృతి

నవతెలంగాణ - మాక్లూర్

చేపల వేటకు వెళ్ళి ఒకరుమృతిచెందారు. మండలంలోని చిక్లి గ్రామ శివారులో గల పెద్ద వాగులో శవం మంగళవారం సాయంత్రం మృతదేహం చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి చేరుకొని పంచనామా నిర్వహించారు. నవిపెట్ మండలం సుభాష్ నగర్‌కు చెందిన ఈర్నాల రాంచందర్(32) చిక్లీ గ్రామా శివారులోని పెద్ద వాగులో ఐదు రోజుల క్రితం చేపల వేటకు వెళ్ళి ప్రమాదవశాత్తు మృతిచెందాడు. మాక్లూర్ ఠాణలో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుధీర్ రావు తెలిపారు.

మాజీ విప్ ఈరవత్రి అనిల్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-విలేకరులు



కమ్మర్‌పల్లి: కేక్ కట్ చేస్తున్న నాయకులు

కంఠేశ్వర్:ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ మాజీ విప్ ఈరవత్రి అనిల్ జన్మదిన వేడుకలు ఘనంగా ఎన్ఎస్‌యూఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వేణురాజు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ జిల్లా కాంగ్రెస్ భవన్‌లో ఎన్ఎస్‌యుఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్ కేక్ కట్ చేసి ఈరవత్రి అనిల్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్దార్ నరేందర్ సింగ్, అవిన్, శోభన్, సలీం, ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకులు శివ, సునీల్, ఉదయ్, రాహుల్, రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ:బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్,ఉపాధ్యక్షుడు కపిల్,మండల యూత్ అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి:మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి ఆధ్వర్యంలో మాజీ విప్ అనిల్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్, నాయకులు నిమ్మ రాజేంద్రప్రసాద్, బుజ్జి మల్లయ్య, ఉట్నూర్ ప్రదీప్, సుంకేట శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముప్కాల్:మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈరవత్రి అనిల్ జన్మదిన వేడుకల్లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ముత్యం రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోల ప్రవీణ్, కిసాన్ కాంగ్రెస్ అ.ధ్యక్షులు బద్దం సాగర్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు అబ్రార్, డీసీసీ డెలిగేట్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి జైడి చంద రవి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, ఏలేటి విజయ్, రెంజర్ల రమేష్ పాల్గొన్నారు.